**పవిత్ర ఖుర్ఆన్ బోధనలు**

وَمَنۡ اَظۡلَمُ مِمَّنِ افۡتَرٰی عَلَی اللّٰہِ کَذِبًا اَوۡ کَذَّبَ بِاٰیٰتِہٖ ؕ اِنَّہٗ لَا یُفۡلِحُ الظّٰلِمُوۡنَ ○

**అనువాదం:** అల్లాహ్‌కు అబద్ధమును అంటగట్టిన వాడు లేదా అతని సూక్తులను నిరాకరించు వాని కంటే అన్యాయుడు ఎవడుండ గలడు. నిశ్చయముగా అన్యాయులు విజయమును పొందలేరు.

**(అన్ఆమ్: 22).**


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

సంపుటి: **7**

సంచిక : **6**

వార్షిక చందా 575/-రూ॥

www.akhbarbadrqadian.in

**10 ఫిబ్రవరి, 2022 క్రీ, శ. 08 రజబ్ 1443 హి, ఖ. 10 తబ్లీఘ్, 1401 హి, శ.**


**అహ్మదియ్యా వార్తలు**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## అహ్మదియ్య కేంద్రమైన ఖాదియాన్ దారుల్ అమాన్‌లో 126వ వార్షిక బహిరంగ సభల విజయవంతమైన, శుభప్రదమైన నిర్వాహణ.

కోవిడ్ మహమ్మారి మనస్సులో దాగిన రాగద్వేశాలను దూరం చేయలేదు, అల్లాహ్ తాలా యొక్క ఈ హెచ్చరికల నుండి మానవుడు ఎలాంటి గుణపాఠంను నేర్చుకోలేదు. ఒకవేళ ఈ విధముగానే వ్యవహరిస్తున్నచో చాలా భయంకరమైన దుష్ఫలితాలు వెలువడుతాయి.

---

నేడు నేను ఇస్లాం యొక్క శాంతియుత కొన్ని బోధనలు మీముందుప్రస్తావించెదను. ఒకవేళ అందుకు అనుగుణముగా నడుచుకున్నచో ఈ ప్రపంచమే శాంతి సామరస్యతలకు నిలయంగా మారుతుంది.

---

ఒక ధర్మము వారు మరొకరి ధర్మ స్థాపకులను అసత్యులని ప్రకటిస్తూ వారిపై ఆరోపణలు చేయకూడ దని ఇస్లాం నేర్పుతున్నది. ●ఇతర మతాలన్ని అసత్యమైవని ఇస్లాం ప్రకటించడం లేదు. ●అన్ని మతాలలో ఒక అవతారపురుషుడు అవతరించాడని ఇస్లాం తెల్పుతుంది. ●పవిత్ర ఖుర్ఆన్‌లో ఉన్నటు వంటి వ ఇన్ మిన్ ఉమ్మతిన్ ఇల్లా ఖలాఫిహా నజీరున్ కు అనుగుణముగా ప్రతి ముసల్మానుడు హజ్రత్ ఏసు క్రీస్తును, హజ్రత్ మూసా (అ) అదే విధముగా హైందవులు అవతారులనుకూడ గౌరవిస్తుంటాడు. ● ధర్మాన్మి విశ్వసించువారిని, ఆ ధర్మ అవతారులను గౌరవించండి అని ఇస్లాం బోధిస్తుంది.

●ఇస్లాం ఒక ఉగ్రవాద మతం అని, ప్రారంభ కాలంలో ప్రజలను బలవంతముగా ముసల్మానులుగా మార్చారు అనే ఒక తప్పుడు భావనలు ఇస్లాం ధర్మ విషయంలో గలవు. కాని ఇస్లాం ఆయా భావనలను ఖండిస్తుంది. ●ప్రపంచీకులు స్వీకరించనందున ఇస్లాం ఎవరిని శిక్షించలేదు, ఒకనేడు ముసల్మానులు ఈ బోధనలకు అనుగుణముగా నడుచుకున్నచో ప్రపంచీకుల ఆసక్తి ఇస్లాం వెపు మళ్ళుతుంది. ●సంస్కరణయే ద్వేయముగా ఉండాలి, శిక్షించడం వలన సంస్కరించబడుతాడా? లేకా క్షమించడం వలన సంస్కరించబడుతాడా? చూసుకోవాలి, కేవలం సంస్కరణయే ముఖ్యోద్ధేశమై ఉండాలి. ●అన్ని రకాల వ్యవహారాలలో ఎదుటివారి హక్కులను దృష్టియందుంచు కోవాలని ఇస్లాం నేర్పుతుంది. ●గర్వించకూడదు, ఇతరులను చులకనగా చూడకుము, అవమానించకుము, గర్వితులకు ఎన్నడు ఉన్నతమైన స్థాయి లభించదు. వినమ్రతే నిజమైన నాయకత్వాన్ని అనుగ్రహిస్తుంది, ఈ నాయకత్వమే చాలా కాలం వరకు శాంతి, సామరస్యతలు స్థిరపడుటకు దోహదపడుతుంది.

---

జాల్సా శుభములను కూడ సభికులు తమ వెంటతీసుకవెళ్ళుదురుగాకా!, ఈ జల్సా కార్యక్రమాలను ఆలకించు ఉత్సాహాత, ఆసక్తి ప్రపంచీకులందరిలో కల్గుగాకా!, ఈ ఇస్లామీయ పవిత్రమైన బోధనల ఆధారముగా ఒక గుణాత్మకమైన మార్పును సృష్టించువారగుదురుగాకా!.

---

ముస్లిం టెలివిజన్ అహ్మదియ్య ఇంటర్నేషనల్ ద్వారా సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు సభీకులనుద్దేశించి చేసిన విశ్వాసభరిత జల్సా ముగింపు ప్రసంగం.

¤కరోణ కారణంగా హుజూర్ అన్వర్ గారి మార్గదర్శకాల మేరకు మరియు ప్రభుత్వ ఆదేశాల మేరకు తక్కువ స్థాయిలోనే జల్సాను నిర్వహించడం జరిగింది. ¤కాని లైవ్ స్ట్రీమీంగ్ ద్వారా అహ్మదీయులందరు ప్రయోజనాన్ని పోందారు. లైవ్ స్ట్రీమింగ్ ద్వారా 1లక్ష6వేల 46మంది జల్సా కార్యాక్రమాలను వీక్షించారు, ఆలకించారు. ¤8 దేశాల నుండి ప్రాతినిధ్యం వహించారు. ¤దర్సుల్ ఖుర్ఆన్ మరియు దైవనామ స్మరణలతో నిండిన పరిసరాలు. ఉలమాల విశ్వాస భరితమైన ఉపన్యాసాలు. ¤దేశ 6 భాషలలో జల్సా కార్యక్రమాల అనువాదం. ¤జమాఅత్ సభ్యులకు అవగాహన కల్పించడం కోసం శిక్షణ భాగంలో తయారు చేయబడిన ఒక డాక్యూమెంటరీని కూడ చూపించడం జరిగింది. ¤వివాహ ప్రకటనలు. ¤ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా జల్సా ప్రసారాలు. ¤శాంతియుత వాతవరణంలో జల్సా కార్యాామాలన్నియు విజయవంతముగా పూర్తి గావించబడ్డాయి.

**( నివేధిక: మన్సూర్ అహ్మద్ మస్రూర్ (నివేదిక ఇంచార్జ్)**

(గత సంచిక తరువాత)

మరల వారు ఆడియో విడియో శాఖ వారికి దేశమంతట జల్సా కార్యక్రమాలను చూపించే, వినిపించే బాధ్యతను శ్రద్ధతో నెరవేర్చాలని సూచించారు. ఎందుకనగా ఇది చాలా ముఖ్యమైన కర్తవ్యం కావున దీనిని ప్రత్యేక శ్రద్ధతో నెరవేర్చవలసి ఉండును. అదే విధముగా వారు ఈ దైవ ఆదేశంతో ప్రారంభమైన జల్సా ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను గూర్చి శుభములను గూర్చి వివరించారు. జల్సా సాలాన విధులను ఉత్తమముగా నిర్వహించు మూడు ప్రాథమిక శాఖలకు, మరియు ఈ శాఖలలో పని చేయు సేవకులకు వారి వారి బాధ్యతలను వారికి గుర్తు చేశారు. సేవకులందరు బాధ్యతతో, కృషితో సేవలందించాలని, సమయానికి హాజరు కావాలని తెలిపారు. అదే విధముగా సెక్యూరుటి పరంగా కూడ కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. మరల నమాజ్ సామూహికముగా ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం లేకుండా క్రమబద్ధముగా సమయం ప్రకారం చదువవలెనని తెలియజేశారు. చివరిలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఉపదేశాల ఆధారముగా జల్సాలో పాల్గొనునటు వంటి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులకు ఆతిథ్యమిచ్చు ప్రాధాన్యతను గూర్చి కూడ విడమర్చి చెప్పారు. వారి పట్ల ఎంతో గౌరవంగా, మర్యాదతో నడుచుకోవాలని ఉపదేశించారు. చివరిలో సేవకులందరు దుఆలపైనే ఎక్కువ ఆధారపడి ఉండాలని సూచించుతూ, అల్లాహ్ తాలా ఈ జల్సాను అన్ని విధాలుగా విజయవంతము చేయాలని, శుభములను చేకూర్చాలని దుఆ చేశారు. ఆ తరువాత హుజూర్ అన్వర్ ప్రతి నిధి దుఆ చేయించారు. ఈ విధముగా జల్సా నిర్వాహణ పర్యవేక్షణ కార్యక్రమము ముగిసిపోయింది. ఆ తరువాత వారు అతిథులు బస చేయు అన్ని శిభిరాలను, భవనాలను పర్యవేక్షించారు. అందుకు తగిన సూచనలు, సలహోలు ఇచ్చారు.

(8వ పేజిలో చదవగలరు)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు ప్రస్తావన కొనసాగు చున్నది. బైఅతే ఉక్బా సానియా సందర్భములో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ అలీ రజి మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పిన్నాన హజ్రత్ అబ్బాస్ రజి వెళ్ళారు. హజ్రత్ అబ్బాస్ రజి ఆ కార్యక్రమము మరియు సమావేశానికి పర్యవేక్షకులుగా వ్యవహరించారు. వారు ఒక లోయకు హజ్రత్ అలీ రజిను, మరొక లోయకు హజ్ర్ అబూబకర్ రజిను కాపాల దారుడిగా మరియు సురక్షణ కల్పించుటకు నియమించారు.

దేవుని సామ్రాజ్యం కొరకు ఎదురు చూస్తున్న ప్రజలు కూడ ధైర్యవంతులైనారు. కొన్ని సందర్భాలలో ఒకే రాత్రి మక్కాలోని ఒక వీధి మొత్తానికి చెందిన ఇళ్ళకు తాళాలు వేసి ఉండేవి. ఉదయం వేళ ఆ వీధిలో ఎలాంటి అలికిడి లేకపోవడం వలన వారు ఎక్కడికి వెళ్ళిపోయారు అని తెలుసుకోగా వారు రాత్రికి రాత్రియే మదీనాకు వెళ్ళిపోయారని తెలిసేది.

అంతేగాకా సత్యవంతులు, న్యాసవంతులైన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద మక్కా నగరానికి చెందిన వారు వారి కొన్ని వస్తువులు దాచుకున్నారు కావున వాటిని గూర్చిన చింతన కూడ ఉండెను. అందుకే వీటిని కూడ వారికి అప్పగించిన తరువాత నీవు కూడ బయలుదేరుము అని చెప్పారు. అనగా హజ్రత్ అలీ రజితో వారి వారి వస్తువులను వారికి అప్పగించి మదీనాకు రమ్మని చెప్పారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఇంటి నుండి హజ్రత్ అబూబకర్ రజి తమ ఇంటి నుండి బయలుదేరి ఉండవచ్చును. కాని ఇరువురు మార్గమధ్యలో కలుసుకోని సూర్ గుహవైపు వెళ్ళారు.

సూర్ అనే గుహవైపు ప్రయాణిస్తున్నప్పుడు హజ్రత్ అబూబకర్ రజి అప్పుడప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ముందుగా, అప్పుడప్పుడు వెనుకకు నడిచేవారు. అప్పుడప్పుడు హుజూర్ (స)కు కుడివైపున, అప్పుడప్పుడు హుజూర్ (స)కు ఎడమ వైపున నడిచేవారు.

ఈ భయంకరమైన, కష్టకాలంలో అక్కడ కేవలం ఇద్దరే లేకుండిరి. మూడవ వ్యక్తిగా వారితో వారి దేవుడు ఉన్నాడు. అతని చేతిలోనే భూమ్యాకాశముల అధికారం, సర్వశక్తులు గలవు.

అతడే అక్కడికి ఆ అన్వేషకుడు రాక ముందు అక్కడ ఒక మహత్యమును ప్రదర్శిస్తూ ఒక చెట్టును మొలిపింప జేశాడు. సాలిపురుగును పంపి గుహ ముఖ భాగానికి జాలి పెట్టించాడు. పావురాల జంటను పంపించి తన ఒక గూడును కట్టించాడు. ఆపై వాటితో గ్రుడ్లు పెట్టించాడు.

ఈ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 24 డిసంబర్ 2021, (24 ఫతహ్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ - اَلرَّحْمٰنِ الرَّحِيْمِ - مٰلِكِ يَوْمِ الدِّيْنِ -
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ - اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ -
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ -

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహ్ తాలా అన్హు ప్రస్తావన కొనసాగు చున్నది. బైఅతే ఉక్బా సానియాను గూర్చి ఈ విధముగా లిఖించబడింది. బైఅతే ఉక్బా సానియా సందర్భములో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ అలీ రజి మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పిన్నాన హజ్రత్ అబ్బాస్ రజి వెళ్ళారు. హజ్రత్ అబ్బాస్ రజి ఆ కార్యక్రమము మరియు సమావేశానికి పర్యవేక్షకులుగా వ్యవహరించారు. వారు ఒక లోయకు హజ్రత్ అలీ రజిను, మరొక లోయకు హజ్ర్ అబూబకర్ రజిను కాపాల దారుడిగా మరియు సురక్షణ కల్పించుటకు నియమించారు. (సీరతుల్ హల్బియా, సంపుటి 2, పుట 21, బాబ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నఫ్సహు అలల్ ఖబాఇల్.... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).

మరల దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు ప్రస్థానం చేశారు. ఈ ప్రస్థావనలో హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజిలు అనేక కష్టనష్టాలను ఎదుర్కొన్నారు. ఈ విధముగా లిఖించబడింది. మక్కాకు చెందదన అవిశ్వాసులు మక్కాలో ఉన్నటు వంటి ముసల్మానులు చాలా చిత్రహింసలకు గురి చేయసాగారు. ఆ తరుణంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక స్వప్నాన్ని చూశారు. అందులో ఇద్దరు ముసల్మానులకు హుజూర్ (స) ప్రస్థానం చేయు ప్రాంతంను గూర్చి చూపించడం జరిగింది. ఆ ప్రాంతం చదునైన మరియు ఖర్జూరపు తోటలతో నిండి యున్నది. కాని ఆ ప్రాంతం పేరును చూపలేదు, పేరును తెలుపలేదు. కాని ఆ ప్రాంతపు భౌగోళిక రూపు రేఖలను చూపించడం జరిగిందదది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా ఆ స్వప్నానికి అర్థాన్ని తెలియజేస్తూ ఆ ప్రాంతం హజర్ లేదా యమామా అయి ఉంటుంది అని తెలిపారు. బుఖారికి చెందిన ఒక కథనములో ఈవిధముగా గలదు. హుజూర్ (స) ఇలా తెలిపారు: ఫజహబ వ హలి ఇలా అన్నహల్ యమామతు అవి హజరు ఫ ఇజా హియల్ మదీనతు యస్‌రిబు (సహి బుఖారి, కితాబుల్ మనాకిబ్, బాబ్ అలామాతు న్నబువ్వత్ ఫిల్ ఇస్లామీ కథనం 3622) నా ఉద్దేశంలో ఆ ప్రాంతం యమామ లేదా హజర్‌గా భావించాను. కాని అది యస్రబ్ అని తేలింది. యమామ కూడ యమన్‌కు చెందిన ఒక ప్రముఖ నగరం. (ప్రాంగ్ సీరత్ , పుట 321, జవార్ అకాడమి పబ్లికేషన్స్ ఉర్దూ బాజార్ కరాచి, 2003)

అదే విధముగా అరబ్ భూభాగంలో హజర్ అనే పేరుగల నగరాలు అనేకముగా గలవు. బహ్‌రైన్‌కు చెందిన ఒక నగరం, బెహ్‌రైన్‌యొక్క ఒక భూభాగాన్ని కూడ హజర్ పేరుతో పిలుస్తారు. (ముఅజముల్ బల్దాన్, సంపుటి 5, పుట 452, హిజర్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)

మొత్తానికి కొంత కాలం తరువాత పరిస్థితులు మరోదిశకు మళ్ళినాయి. మదీనాకు చెందిన అదృష్టవంతులైన అన్సార్‌లు ఇస్లాంను స్వీకరించడం ప్రారంభించారు. తద్వారా ఆ ప్రాంతం యస్రబ్ నగరమని దైవవాణి ద్వార హుజూర్ (స)కు తెలిసింది. ఆ తరువాత కాలంలో ఆ నగరమే మదీనా నగరముగా ప్రాముఖ్యతను సంతరించుకున్నది.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ పొరపాటును గూర్చి ఈ విధముగా తెలిపారు. “ హదీస్‌లో ఉన్నటు వంటి పదాలు ఈ విధముగా గలవు. ఫజహబ వ హలి ఇలా అన్నహాల్ యమామతు అవిల్ హజరు ఫ ఇజా హియల్ మీనతు యస్‌రబు స్పష్టముగా తెలియజేయునదేమనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వసల్లం భవిష్యవాణి యొక్క భౌగోళిక పరిస్థితులను చూసి నిర్ధారించున్న ప్రాంతం పొరపాటు అని తేలింది. (ఇజాలే అవ్‌హామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 472)

ఈ క్రమంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో చిత్ర హింసలు భరిస్తున్న ప్రముఖ అనుచరులను, ముసల్మానులను మదీనా వైపు ప్రస్థానం చేయుటకు అనుమతినిచ్చారు, మార్గదర్శకాలను సూచించారు. ఫలితముగా మక్కాకు చెందిన ముసల్మానులు మదీనాకు ప్రస్థానం చేయడం ప్రారంభించారు. మరోవైపు బైఅతే ఉక్బా సానియా తరువాత ఆ ప్రస్థావనలో కూడ వేగం పుంజుకున్నది. ఫలితముగా ఇళ్ళకు ఇళ్ళు మరియు వీధులకు వీధులు ఖాళి చేసి వెళ్ళారు. ఈ

పరిస్థితి మక్కాకు చెందిన దుష్ట స్వభావ నాయకులకు ఇంకా ఆవేశాన్ని కల్గించింది. కోపంతో రగిలిపోయారు. అందుకని వారు ఒక నిర్ణయానికి వచ్చి, ప్రస్థానం చేయువారిని కూడ అడ్డుకోవడానికి ప్రయత్నించడం ప్రారంభించారు. అంతేగాకా బాధించు మరియు చిత్రహింసలకు గురి చేయు క్రొత్త క్రొత్త విధానాలను కూడ కనుగొన్నారు.

అప్పుడప్పుడు భర్తను వలస వెళ్ళనిచ్చేవారు, కాని అతని భార్య పిల్లలను అడ్డుకునేవారు. అప్పుడప్పుడు వలస జీవుల ఆభరణాలను, నగదును లాక్కునేవారు. అందుకు కారణంగా మీరు వీటినన్నింటిని మా నగరంలోనే సమకూర్చుకున్నారు కదా! అందుకే ఇక్కడి నుండి వెళ్ళుచున్నచో ఇవన్నియు మాకు అప్పగించి వెళ్ళండి అని అనేవారు. కొన్ని సందర్భాలలో మీరు మీ కన్నతల్లినైన చివరిసారిగా కలిసివెళ్ళండి అని వారిని వారి తల్లిదండ్రుల వద్దకు తీసుకవెళ్ళేవారు. ఆ తరువాత వారిని త్రాళ్ళతో కట్టివేసి బంధించేవారు. (సుబూలుల్ హుదా వ రిషాద్ సంపుటి 3, పుట 224-227, జమాఅ అబువాబుల్ హిజరతు ఇలల్ మదీనతు ... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993).

కాని విశ్వాసమనే సిరిసంపదలతో నిండియున్న మరియు ఇస్లాం ధర్మపు అభిమానంతో నిండియున్న, కృతజ్ఞతలు మరియు సహనంను పాటించు విశ్వాసుల సమూహం పిచ్చివారి వలే మదీనా వైపు ప్రస్థానం చేయుటకే అధిక ప్రాధాన్యతను ఇచ్చింది. మొత్తానికి మక్కా నుండి ప్రస్థానం చేయగల సామర్థ్యం గల ప్రతి ముసల్మానుడు ప్రస్థానం చేశాడు. ఇప్పుడు చాలా బలహీనులు, నిస్సహాయ ముసల్మానులు మాత్రమే వెనుక మక్కాలో ఉండిపోయారు. ఈ విషయాన్నే పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా తెల్పుచున్నది. ఇల్లల్ ముస్తజ్అఫీన మినర్రిజాలి వన్నిసాయి వల్ విల్దాని లా యస్తతీఊన హీలతన్ వలా యహ్తదూన సబీలా (న్నిసా: 99) బలహీనులుగా చేయబడిన పురుషులు, స్త్రీలు, పిల్లలు తప్ప వారెట్టి అవకాశము పొంది లేకుండిరి. (తరలిపోవుటకు) వారికెట్టి మార్గము తోచేది కాదు.

ఇదియే గాకుండా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ మదీనా విషయంలో దైవాదేశం కొరకు వేచి యున్నారు. హజ్రత్ అలీ రజి కూడ మక్కాలోనే ఉన్నారు. కాని హజ్రత్ అబూబకర సిద్దీఖ్ రజి మాత్రం ప్రస్థానం చేయుటకు అనుమతిని కోరగా అందుకు హుజూర్ (స) " వేచి యుండుము, నాకు కూడ అనుమతి లభిస్తుందని నమ్మకం గలదు" అని సమాధానం ఇచ్చారు. మరొక కథనం ప్రకారం నీవు తొందర పడకుము, సాధ్యమైనచో అల్లాహ్ తాలా నీకు తోడుగా ఒక మిత్రుడిని ఏర్పాటుచేయును అని అన్నారు.

అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ (స)! మా తల్లి దండ్రులు మీ కోసం అంకితం అగుదురు గాకా! మీకు కూడ ప్రస్థానం చేయుటకు అనుమతి లభించునా?. ఒక విధముగా ప్రస్థానపు మాట వినగానే విడిపోతున్నాను అనే బాధ తగ్గిపోయింది. హజ్రత్ అబూబకర్ రజి ఈ నూతన శుభవార్తను విని సంతోషంతో ఇంటికి తిరిగి వెళ్ళిపోయారు. ఆపై ప్రస్థానం చేయాలనే ఆలోచనను తాత్కాలికంగా విరమించుకున్నారు. కాని వారు ముందు చూపుతో రెండు ఒంటెలను కొనుగోలు చేసి, వాటిని ప్రత్యేకముగా మేపిస్తూ వాటిని ప్రస్థానం కోసం సిద్ధం చేశారు. (సహి బుఖారి, కితాబుల్ కఫాల, బాబ్ జవార్ అబూబకర్ రజి ఫి అహది న్నబి సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ 2297) (అల్ ఖలీఫతుల్ అవ్వల్ అబూబకరు సిద్దీఖ్ సేలాబి, పుట 45 దారుల్ మాఅరుఫతు బెహ్రూత్ 2006).

ఈ అంశాలను గూర్చి చర్చిస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు ఇలా తెలిపారు: " రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ మిత్రుడు ప్రస్థానం కోసం ఏర్పాట్లు ప్రారంభించారు. ఒకటి తరువాత మరొక కుటుంబం మక్కా నుండి మాయమైనట్లు కనిపించ సాగింది. దేవుని సామ్రాజ్యం కొరకు ఎదురు చూస్తున్న ప్రజలు కూడ ధైర్యవంతులైనారు. కొన్ని సందర్భాలలో ఒకే రాత్రి మక్కాలోని ఒక వీధి మొత్తానికి చెందిన ఇళ్ళకు తాళాలు వేసి ఉండేవి. ఉదయం వేళ ఆ వీధిలో ఎలాంటి అలికిడి లేకపోవడం వలన వారు ఎక్కడికి వెళ్ళిపోయారు అని తెలుసుకోగా వారు రాత్రికి రాత్రియే మదీనాకు వెళ్ళిపోయారని తెలిసేది. మక్కాకు చెందిన అవిశ్వాసులలో ప్రజలు ఇస్లాం పట్ల ప్రేరేపితులు కావడం వలన రగులుతున్న ఈ ఆవేదన వారిని ఇంకా ఆశ్చర్యానికి గురి చేసింది. చివరికి మక్కా నగరం ముసల్మానులతో ఖాళీ అయిపోయింది. మక్కా కేవలం కొంత మంది బానిసలు మరియు స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ అలీ రజిలు మాత్రమే మక్కాలో మిగిలిపోయారు." (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 222)

మరల వారు రజి ఇలా తెలిపారు: "మక్కాకు చెందిన అవిశ్వాసులకు ఇతర సాధారణ ప్రజానికాని కంటే రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంపట్ల స్వాభావికమైన అసూయ, శత్రుత్వం వంటివి పెరుగసాగాయి. ఎందుకనగా హుజూర్ (స) బోధనల వలనే ప్రజలు విగ్రహారాధనను వ్యతిరేకించడం ప్రారంభించారని వారు గ్రహించారు. కావున ఒకవేళ వారు హుజూర్ (స)ను హతమార్చినచో మిగిలిన వారందరు చెల్లాచెదురైపోతారు అనే విషయాన్ని కూడ వారు అర్థం చేసుకున్నారు. ఈ కారణం చేతనే ఇతరుల కంటే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఎక్కువగా చిత్రహింసలకు గురి చేసేవారు. ఏదో విధముగా హుజూర్ (స) తమ వాగ్దానం నుండి వెనుకకు తప్పుకోవాలని ప్రయత్నించేవారు. కాని ఇంతగా చిత్ర హింసలకు గురి చేసిన కూడ హుజూర్ (స) తమ అనుచరులను ప్రస్థానం చేయండని ఆదేశించారు. వారు మాత్రం ఆ బాధలను, ఇబ్బందులను తట్టుకుంటూ ఎక్కడికి ప్రస్థానం చేయకుండా స్వయముగా మక్కాలోనే ఉండిపోయారు. అందుకు కారణం దేవుని నుండి ఇందుకు ఎలాంటి అనుమతి రాలేదు. ఈ క్రమంలోనే హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ (స)తో నాకు కూడ ప్రస్థానం చేయుటకు అనుమతినివ్వండి అని విన్నవించుకున్నప్పుడు హుజూర్ (స) అలా రిస్లిక ఫ ఇన్ని అర్జూ అన్ యుఅజన లి ప్రస్తుతానికి వేచి ఉండుము. త్వరలో నాకు కూడ అనుమతి లభించే నమ్మకం గలదు అని సమాధానం ఇచ్చారు. " (సీరతున్నబీ సల్లల్లాహు అలైహి వసల్లం అన్వారుల్ ఉలూమ్, సంపుటి 1, పుట 489)

దారున్నద్వాలో అవిశ్వాసులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకముగా రహస్యమైన మంతనాలు జరపడానికి ఏకమైయ్యారు.

ఈ విషయాన్ని గూర్చి ఇలా వ్రాసారు: ముసల్మానులు తమకు చిక్కకుండా చేజారిపోతున్నారని మక్కాకు చెందిన నాయకులు చాలా ఆగ్రహానికి గురై ఏమి చేయాలో తెలియక బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. ఈ కారణం చేతనే వారు దారున్నద్వాలో రహస్యముగా భేటీ అయ్యారు. అల్లామా ఇబ్నే ఇస్హాఖ్ ఇలా వ్రాసారు. మక్కాకు చెందిన ముసల్మానులలో గాని, చుట్టు ప్రక్కల ప్రాంతానికి చెందిన వారు గాని ఒక బృంధం మరియు కొంత మంది అనుచరులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉండడాన్ని మక్కా వాసులు చూశారు. పైగా హుజూర్ (స) అనుచరులు ఆ బృంధ సభ్యుల ప్రాంతానికి వలస వెళ్ళుచున్నారని తెలుసుకొని ముసల్మానులు ఒక శాంతియుత వాతవరణంలో ఆశ్రయాన్ని పొందుచున్నారని, వారికి మదీనా వాసుల నుండి పూర్తి రక్షణ కల్పించబడుతుందని, అవసరమైనచో వారు ముసల్మానుల వైపు నుండి ఖురైష్‌లతో యుద్ధం చేయడానికి కూడ సిద్ధముగా ఉన్నారని తెలుసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఎక్కడ ప్రస్థానం చేసి వారి వైపు వెళ్ళుతారో అనే ఆందోళన చెందసాగారు. ఈ క్రమంలోనే వారు దారున్నద్వాలో ఏకమయ్యారు. ఆ గృహం ఖుస్స బిన్ కిలాబ్‌కు చెందిన గృహము. ఖురైష్‌లు ఏ తీర్మాణం చేసుకున్న ఆ గృహంలోనే చేసుకునేవారు. హుజూర్ (స) విషయంలో వారికి ఎప్పుడు భయం కల్గిన కూడ వారు ఈ ఇంట్లోనే సమావేశ మయ్యేవారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజి ఇలా తెలిపారు: ఖురైష్‌లు సమావేశం ఏకమై, ప్రతిజ్ఞలు చేసుకున్న తరువాత దారున్నద్వాలో ప్రవేశించారు. తద్వారా వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి చర్చించుకోవచ్చును. ఏ రోజున వారు తీర్మాణించుకున్నారో ఆ రోజును ప్రజలు యౌముజ్జహ్మఅ అని పిలుచుకోసాగారు. వారి ముందు ఒక వృద్ధుడు మరియు పెద్ద వయస్సు ఉన్న రూపంలో ఇబ్లీస్ ప్రత్యక్షమైయ్యాడు. అనగా ఇబ్లీస్ స్వభావం కల్గినటు వంటి ఒక వ్యక్తి వారి ముందుకు వచ్చాడు. మొత్తానికి అతడు ఒక దుప్పటిని కప్పుకున్నాడు. దారున్నద్వా ప్రధాన ద్వారం వద్ద నిలబడ్డాడు. అతడెవరో ప్రజలకు తెలియదు. ఆ వ్యక్తి గుమ్మం దగ్గర నిలబడినప్పుడు ఈ వ్యక్తి ఎవరు? అని వారందరు ప్రశ్నించుకున్నారు. అందుకు ఆ వ్యక్తి నేను నజద్ ప్రాంతానికి చెందిన వృద్ధులలో ఒక వృద్ధుడిని అని పరిచయం చేసుకోని మీరు చేసిన ప్రతిజ్ఞను నేను విన్నాను అని అన్నాడు. ఆపై నేను మీ వద్దకు రావడానికి గల కారణం మీరు ఎలాంటి తీర్మాణాలు చేస్తారో విందాము అనే ఉద్దేశంతో వచ్చాను. మీ సమాలోచనలలో తప్పకుండా మీకు లాభాన్ని చేకూర్చే ఒక అభిప్రాయం లభిస్తుంది. అతడు తన గురించి చెప్పుకున్నాడు. అందుకు వారు సరే మంచిది నీవు కూడ లోనికి వెళ్ళుము అని అన్నారు. అతడు వారితో పాటే లోనికి వచ్చాడు. అక్కడ ఖురైష్‌లకు చెందిన పెద్ద పెద్ద నాయకులు కూర్చొని ఉన్నారు. వారిలో కొందరి ప్రముఖుల పేర్లు ఈ విధముగా గలవు. ఉత్బా బిన్ రబిఅ, షైయిబా బిన్ రబిఅ, అబూసుఫ్యాన్ బిన్ హర్బ్, తుఅయిమా బిన్ అద్దీ మరి కొందరు నాయకులు కూడ

ఉన్నారు. అబూజహల్ బిన్ హష్షామ్, హిజాజ్ యొక్క ఇద్దరు కుమారులు మరియు ఇంకొందరు ఉన్నారు. వీరు గాకుండా మరికొందరు నాయకులు కూడ ఉన్నారు. కాని వారిని ఖురైష్‌లుగా పరిగణించరు. అందరు సమావేశమై ఒక్కొక్కరు తమ తమ అభిప్రాయాలను వెల్లడించడం ప్రారంభించగా, అతనిని అనగా ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇనుప గొలుసులతో బంధించి ఖైది చేయండి, బయటి నుండి తలుపులు మూసివేయండి. ఆ తరువాత ఆ స్థితిలోనే మరణం వచ్చు వరకు వేచి ఉండండి. గతంలో కూడ ఇద్దరు కవులను ఇలాగే శిక్షించడం జరిగింది .అని వారిలో ఒకరు తన అభిప్రాయాన్ని తెల్పినాడు. ఆ ఇద్దరు కవులు జుబైర్ మరియు నాబిఘ. వారికి కూడ ఇలాంటి మరణమే వచ్చింది. ఇతర కవులకు కూడ ఇలాగే మరణం సంభవించింది. అనగా వారి చావు వారు చచ్చే వరకు వేచి ఉండండి. ఇంతకు ముందు కూడ ఇద్దరు కవులకు జుబైర్ మరియు నాభిఘ మొ॥వారికి కూడ ఇలాంటి మరణమే వచ్చింది. అనగా మరణమే వారిని చంపివేస్తుంది. ఏ విధముగా వారిని చంపివేశారో అదే విధముగా హుజూర్ (స) ను చంపడానికి పన్నాగం వేశారు. అందుకు ఆ నజద్‌కు చెందిన వృద్ధుడు వద్దు వద్దు అలా చేయవద్దు. దేవుని ప్రమాణం! నా దృష్టిలో ఈ అభిప్రాయం మీకు అంతగా లాభదాయకమైనది కాదు అని అన్నాడు. దేవుని ప్రమాణం! ఒకవేళ మీరు అతనిని ఖైది చేసినచో ఆ విషయం ఈ గుమ్మం దాటి వారి అనుచరుల వరకు తప్పకుండా చేరుకుంటుంది. అప్పుడు వారి అనుచరులు మీపై దాడి చేసి వారిని మీ అధీనంలో నుండి విడిపించుకొని వెళ్ళవచ్చును. ఆ తరువాత వారి సహాయంతో తమ సంఖ్యను పెంచుకొని మీపై విజయాన్ని సాధించవచ్చును. కావున మరేదైన సలహా ఇవ్వండి అని అన్నాడు. అప్పుడు మరొక వ్యక్తి ఈ రకమైన అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు. “ మేము అతనిని మానగరం నుండి పంపిస్తాము. ఆ తరువాత అతడు ఎక్కడి వెళ్ళిపోతాడు?, ఎక్కడ ఉంటాడు? అనే విషయాన్ని మనం పట్టించుకోకూడదు. అతడు మన నుండి దూరంగా వెళ్ళిపోయినచో మనకు అతని నుండి ఎలాంటి సమస్య ఉండదు. మన పరిస్థితులు కూడ చక్కబడుతాయి. మనం గతంలో ఉన్నట్లుగా కలసి మెలసి ఉండవచ్చును.” అందుకు ఆ నజద్‌కు చెందిన వృద్ధుడు అలా చేయకూడదు. దేవుని ప్రమాణం! ఈ అభిప్రాయం కూడ సరైనది కాదు. అతని సంభాషణలు ఎంత మధురముగా, అతని పలుకులు ఎంతటి తీయధనంగా ఉన్నాయో మీరు చూడడం లేదా?. అతడు తీసుకవచ్చే బోధనల వలన ప్రజల మనస్సులను ఎలా ఆకర్షించు చున్నాడో చూడండి!. పైగా ప్రజలు కూడ అతనిని అనుసరిస్తున్నారు. కావున వారందరు కలసికట్టుగా మీపై దాడి చేసి, మిమ్ములనే మీ నగరం నుండి పారద్రోలినచో, మీ అధికారాన్ని మీ చేతుల నుండి లాక్కున్నచో, వారికి నచ్చినట్లుగా మీతో వ్యవహరించినచో ఏమి చేస్తారు. కావున ఇది కాకుండా మరొక అభిప్రాయాన్ని తెలియజేయండి అని అన్నాడు. అప్పుడు అబూజహల్ ఇలా అన్నాడు. నా అభిప్రాయమేమనగా, ఖురైష్‌కు చెందిన ప్రతి తెగ నుండి ఒక్కొక్క నవయువకుడు , ధీరుడు, వీరుడిని ఎన్నుకొని ప్రతి ఒక్కరి చేతికి పదునుపెట్టిన ఖడ్గాలను ఇవ్వవలెను. ఆ తరువాత వారందరు అతనిని అనగా ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను గురి పెట్టి ఒకే వ్యక్తి దాడి చేసినట్లుగా అందరు కలసి కట్టుగా దాడి చేసి వారిని హత మార్చవలెను. అప్పుడు మనకు అతని నుండి విముక్తి లభిస్తుంది. అందుకు ఆ నజద్‌కు చెందిన వృద్ధుడు “ ఈ వ్యక్తి అభిప్రాయమే సరైనది. మిగిలిన వారందరి అభిప్రాయాలు పనికిరానివి” అని అన్నాడు. మొత్తానికి అందరు ఈ అంశంపై ఏకాభిప్రాయానికి వచ్చారు. (సీరతున్నబవియ్యతు, లి ఇబ్నే హష్షామ్, పుట 340-342, జికర్ హిజ్రత్ ర్రసూలు, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

మరోవైపు అల్లాహ్ తాలా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇక్కడే జరిగే ప్రతి విషయాన్ని తెలియజేశాడు. ఈ విషయాన్నే ఈ విధముగా తెలిపాడు. వ ఇజ్ యమ్‌కురూ బిక ల్లజీన కఫరూ లియుస్‌బితూక అవ్ యఖ్‌తులూక అవ్ యుఖ్‌రిజూక వ యమ్‌కురూన వ యమ్‌కురుల్లాహు వల్లాహు ఖైరుల్ మాకిరీన్ (అన్‌ఫాల్:31) అనగా అవిశ్వాసమునవలంభించు వారు నిన్ను ఒక చోట బంధించుటకు గాని, నిన్ను హతమార్చుటకు గాని, నిన్ను స్థాన భ్రష్టుని చేయుటకు గాని, నీకు వ్యతిరేకముగా ఎత్తుగడలు పన్నుచున్నారు. వారు మోసం చేయాలనే ఉద్దేశంతో ఉన్నారు. అల్లాహ్ కూడ వారి మోసానికి విరుగుడు చేయుచుండెను. ఎత్తుగడలు పన్ను వారందరిలో అల్లాహ్ అగ్రగణ్యుడు. ఆపై వెంటనే జిబ్రాయిల్ ద్వారా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ప్రస్థానం చేయుటకు అనుమతి కూడ ఇచ్చాడు. (సుబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 3, పుట232, ఫి సబబు హిజ్రతు న్నబవియ్యత్‌సల్లల్లాహు అలైహి వసల్లం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. మక్కాకు చెందిన అవిశ్వాసులు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయాలని నిశ్చయించుకున్నప్పుడు అల్లాహ్ జల్లా షానహు తన పరిశుద్ధుడైన ప్రవక్తకు వారి దుష్టత్వములను గూర్చి తెలియజేస్తూ మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేయమని ఆదేశించాడు. అంతేగాకా విజయ దరహాసంతో తిరిగి మక్కాకు వచ్చెదరని కూడ శుభవార్తను అందించాడు. బుదవారం నాడు మిట్ట మధ్యాహ్నం దగదగ మండే ఎండలో దేవుని నుండి ఈ విషయం బహిర్గతమైనది. (సుర్మ చష్మా ఆర్యా, రూహాని ఖజాయిన్ సంపుటి 2, పుట 64, అనుబంధం).

ప్రస్థానానికి అనుమతి లభించడంతో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో జాగ్రతగా హజ్రత్ అబూబకర్ రజి ఇంటికి మిట్ట మధ్యాహ్న సమయంలో చేరుకున్నారు. అనగా మక్కా నగర వాసులు సాధారణముగా ఇళ్ళలో ఉండే సమయంలో, ప్రత్యేకించి ఒకరు మరొకరి ఇంటికి రావడం పోవడం చేయని సమయంలో చేరుకున్నాడు. ఇంకా జాగ్రతను పాటిస్తూ తీవ్ర ఎండను కాపాడుకోవడం కోసం తలపై మరియు ముఖముపై ఒక వస్త్రాన్ని కప్పుకున్నారు. హుజూర్ (స) హజ్రత్ అబూబకర్ రజి ఇంటి సమీపంలోకి చేరుకున్న సమయంలో ఎవరో ఒకరు తెలిపారు. తిబ్రాని మరియు ఫతహుల్ బారిలోని కథనము మేరకు హజ్రత్ అస్మా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వస్తున్నట్లుగా ఉన్నదని అని తెలిపారు. హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు. నా తల్లిదండ్రులు హుజూర్ (స)కు అంకితం అవుదురుగాకా!. అల్లాహ్ ప్రమాణం! దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సమయంలో మన ఇంటికి వస్తున్నారనగా ఏదో ప్రత్యేకమైన పని ఉండే ఉంటుంది. పైగా హజ్రత్ అబూబకర్ రజి భయపడుతూ అంకిత భావంతో ఇంట్లో నుండి వేగంగా నడుచుకుంటూ బయటికి వచ్చారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంట్లోకి చేరుకున్న సమయంలో ఇంట్లో హజ్రత్ ఆయిషా రజి మరియు హజ్రత్ అస్మా రజి ఇరువురే ఉన్నారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజితో ఇలా అన్నారు. మీ ఇంట్లో ఉన్నవారందరిని బయటికి పంపించుము. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఈ ఇద్దరు నా కుమార్తెలు కాకుండా మరెవరు కూడ ఈ ఇంట్లో లేరు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూబకర్ రజి నాకు ప్రస్థానం చేయుటకు అనుమతి లభించినది అని తెలిపారు.

హజ్రత్ అబూబకర్ రజి ఒక్కసారిగా అడిగారు. ఓ రసూలుల్లాహ్ (స)! మీకు తోడుగా? అనగా నేను కూడ మీకు తోడుగా ప్రస్థానం చేయవచ్చునా?. అందుకు హుజూర్ (స) అవును అని సమాధానం ఇచ్చారు. ఇది బుఖారికి చెందిన కథనము. (సహి బుఖారి, కితాబుల్ బుయూ, బాబ్ ఇజాస్‌తర మతాఅన్ అవ్ దాబ్బతన్ ఫవజఅహు ఇంద బాఇఇ.. కథనము 2138)(సహి బుఖారి, కితాబుల్ మనాకిబుల్ అన్సార్ బాబ్ హిజ్రతి న్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం వ అస్‌హాబిహి ఇలల్ మదీనతి కథనము సంఖ్య 3905)(ఫతహుల్ బారి బషరహ్ సహి బుఖారి, సంపుటి 7, పుట 277, దారుల్ ర్రియ్యాన్ లిర్రసుల్ ఖాహిరతు 1986).

అందుకు హజ్రత్ అబూబకర్ రజి సంతోషంతో ఏడ్చారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు: సంతోషంలో కూడ ఏడుస్తారు అనే విషయం నాకు ఆరోజే తెలిసింది. (సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పుట 343, జికర్ హిజ్రతు ర్రసూల్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

ఆ తరువాత అక్కడ ప్రస్థానం చేయుటకు కావలసిన అన్ని రకాల వ్యూహాలను, ఏర్పాట్లను చేసుకున్నారు. హజ్రత్ అబూబకర్ రజి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ (స) ఈ ప్రస్థానం కొరకే నేను రెండు ఒంటెలను కొనుగోలు చేశాను. వాటిలో నుండి ఒక దానిని మీరు తీసుకోండి. అందుకు హుజూర్ (స) దాని విలువను చెల్లించే తీసుకుంటాను అని పదే పదే తెలుపడంతో చివరికి ఏమి చేయాలో తెలియక అందుకు అంగీకరించారు. రెండు ఒంటెలను హజ్రత్ అబూబకర్ రజి 800 దిర్హములకు కొనుగోలు చేశారు. 400 దిర్హములకు ఒక ఒంటెను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొనుగోలు చేశారు. మరొక కథనం ప్రకారం ఆ ఒంటెను 800ల దిర్హములకు కొనుగోలు చేశారు. (సహి బుఖారి, కితాబుల్ మనాకిబుల్ అన్సార్, బాబ్ హిజ్రతు న్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం, వ అస్‌హాబిహి ఇలల్ మదీనతి, కథనం 3905)(అత్తబ్బాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 1, పుట 328, జికర్ ఇబిల్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)(షరహ్ జర్కాని అలల్ మవాహిబ్ లిద్దుని సంపుటి 2, పుట 105, 106, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్

1996)

ఆ తరువాత నిర్ణయించుకోబడిన విషయమేమనగా, మొదట సూర్ గుహలో బస చేయాలని, అక్కడే మూడు రోజులు ఉండాలి. ఆ తరువాత మక్కా కు చెందిన రాజ మార్గాలు మరియు దొడ్డి దారులను గూర్చితెలిసిన ఒక వ్యక్తిని తోడుగా వెంట తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. కావున ఇందుకోసం అబ్దుల్లాహ్ బిన్ ఉరైఖిత్‌ను సంప్రదించారు. ఇతడు అవిశ్వాసుడే అయినను, సత్య స్వభావం గలవాడు. బాధ్యతను బాధ్యతగానే నెరవేర్చుతాడు. చరిత్రకారులు ఇతడిని గూర్చి ఇతడు ఇస్లాంను స్వీకరించలేదు అని వ్రాసారు. కాని మరొక కథనము ప్రకారం చూసినచో అతడు తరువాత కాలంలో ఇస్లాంను స్వీకరించినట్లు గలదు. మొత్తానికి అతనికి ఆ రెండు ఒంటెల బాధ్యతను అప్పగించారు. మూడు రోజుల తరువాత ఉదయం వేళ అతడు సూర్ గుహ వద్దకు ఒంటెలను తీసుకరావలెనని నిశ్చయించారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబూబకర్ రజి తెలివిగల యువకుడు. కావున అతనికి ప్రతి రోజు మక్కాలో తిరుగుచూ ఏం జరుగుతుంది? ఎలాంటి పన్నాగాలు పన్నుచున్నారు? తెలుసుకొని రాత్రివేళ సూర్ గుహ వద్దకు చేరుకొని తెలియజేయు బాధ్యతను అప్పగించారు. హజ్రత్ అబూబకర్ రజి గారి తెలివైన బానిస ఆమిర్ బిన్ ఫుహైరహ్‌కు తన మేకలను, గొర్రెలను సూర్ గుహచుట్టు ప్రక్కల మేపుచూ రాత్రివేళ పాలు ఇచ్చే మేకల తాజా పాలను పితికి అందించు బాధ్యతను అప్పగించారు. ఆ తరువాత మక్కా నుండి ఏ సమయంలో బయలు దేరాలి అనే సమయాన్ని నిర్ధారించుకొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం త్వరగానే హజ్రత్ అబూబకర్ రజి ఇంటి నుండి తిరిగి తమ ఇంటికి చేరుకున్నారు. (తారీఖుల్ ఖమీస్, సంపుటి 2, పుట 7, జికర్ ఖురూజు సల్లల్లాహు అలైహి వసల్లం మఅ అబూబకర్ మక్కతు....... ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2009) (అర్రహీఖుల్ మఖ్తూమ్ సఫిర్రహ్మానుల్ ముబారక్ కపూరీ, పుట 165, ప్రచురణ దారుల్ ఘదల్ జదీద్ 2018) (షరఅ జర్కాని సంపుటి 2, పుట 129, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996).

ఇంటికి చేరుకున్న తరువాత హుజూర్ (స) హజ్రత్ అలీ రజికు తమ ప్రస్థానంను గూర్చి వివరించి, వారికి ప్రాణాలు అర్పించునట్టి ఒక బాధ్యతను అప్పగించారు. అదేమనగా ఈ రోజు రాత్రి వారు రజి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన పరుపై పచ్చని లేదా మరొకథనం ప్రకారం ఎరుపు రంగు గల హజ్రమీ దుప్పటికి కప్పుకొని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పడుకునే విధముగా పడుకోవాలని సూచించారు. ఆపై తన ప్రాణాలను సైతం అర్పించుటకు సిద్ధముగా ఉన్నటు వంటి ఆ సేవకుడికి దైవ సహాయ సహకారములు తోడుంటాయని ధైర్యాన్ని కల్పిస్తూ హుజూర్ (స) ఇలా అన్నారు. బాధపడకు. ఎంతో ప్రశాంతముగా నా పరుపై పడుకొనుము. శత్రువులు నీకు ఎలాంటి హాని కల్గించరు.

అంతేగాకా సత్యవంతులు, న్యాసవంతులైన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద మక్కా నగరానికి చెందిన వారు వారి కొన్ని వస్తువులు దాచుకున్నారు కావున వాటిని గూర్చిన చింతన కూడ ఉండెను. అందుకే వీటిని కూడ వారికి అప్పగించిన తరువాత నీవు కూడ బయలుదేరుము అని చెప్పారు. అనగా హజ్రత్ అలీ రజితో వారి వారి వస్తువులను వారికి అప్పగించి మదీనాకు రమ్మని చెప్పారు. కావున హజ్రత్ అలీ రజి మూడు రోజులు మక్కాలో ఉండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఉన్న సామాగ్రిని వాటి యజమానులకు అప్పగించారు. వారు తమ బాధ్యతను నెరవేర్చిన తరువాత వారు కూడ ప్రస్థానం చేసి ఖుబా ప్రాంతంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుసుకున్నారు. అన్ని విషయాలు వివరంగా తెల్పిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఇంటి నుండి బయటికి వచ్చారు. కాని అప్పటికే మక్కాకు చెందిన కొందరు వీరులు వారి కన్నులలో రక్తం కారుచున్నట్లు కనిపిస్తున్నది. వారు తమ చేతులలో ఖడ్గాలు తీసుకొని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి నలువైపుల కావలి కాస్తున్నారు. ఎప్పుడు రాత్రి అవుతుంది?. ఎప్పుడు మేము మూకుమ్మడిగా దాడి చేసి రసూలే అక్రం సల్లల్లాహు అలైహి వసల్లం హతమార్చాలని చూస్తున్నారు. మరోవైపు వారి నాయకుడైన అబూజహల్ ఎంతో గర్వముగా, తల బిరుసుతో వ్యంగంగా ఇలా అన్నాడు. ఒకవేళ మీరు తాను తెచ్చిన బోధనలను అనుసరించినచో అరబ్ మరియు అరబేతర దేశాలకు చక్రవర్తులు అవుతారు, ఆ తరువాత మీరు మరణించిన తరువాత మరల ప్రాణాలతో లేపబడుతారు, అప్పుడు మీ కోసం ఉర్దాన్ లోని తోటలను పోలిన తోటలు సిద్ధం చేయబడును, ఒకవేళ మీరు ఇలా నడుచుకోనిచో మీకు మీరే పరస్పరం హత్యలు, రక్తపాతాలకు బలైపోతారు అని ముహమ్మద్ బోధిస్తున్నాడు. ఆ సందర్భములోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లలం బయటికి వచ్చి అవును నేను అలాగే బోధిస్తున్నాను అని సమాధానం ఇచ్చారు. ఆపై యాసీన్ అధ్యాయానికి చెందిన ఈ సూక్తులను పఠిస్తూ కదిలారు. يٰسٓ ۚ وَالْقُرْاٰنِ الْحَكِيْمِ ۙ اِنَّكَ لَمِنَ الْمُرْسَلِيْنَ ۙ عَلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ؕ تَنْزِيْلَ الْعَزِيْزِ الرَّحِيْمِ ۙ لِتُنْذِرَ قَوْمًا مَّاۤ اُنْذِرَ اٰبَآؤُهُمْ فَهُمْ غٰفِلُوْنَ ۚ لَقَدْ حَقَّ الْقَوْلُ عَلٰۤى اَكْثَرِهِمْ فَهُمْ لَا يُؤْمِنُوْنَ ۚ اِنَّا جَعَلْنَا فِيْۤ اَعْنَاقِهِمْ اَغْلٰلًا فَهِيَ اِلَى الْاَذْقَانِ فَهُمْ مُّقْمَحُوْنَ ۚ وَجَعَلْنَا مِنْۢ بَيْنِ اَيْدِيْهِمْ سَدًّا وَّمِنْ خَلْفِهِمْ سَدًّا فَاَغْشَيْنٰهُمْ فَهُمْ لَا يُبْصِرُوْنَ (یٰس:2-10) అనగా ఓ నాయకుడా!. వివేకములు గల ఖుర్ఆన్ ప్రమాణము. నిశ్చయముగా నీవు ప్రవక్తలలోని వాడవు. సత్పథముపై యున్నావు. ఇది శక్తి మంతుడు, పరమ కారుణ్య మూర్తి అవతరింపజేసినది. పూర్వీకులు భయపెట్టబడనటు వంటి, అజ్ఞానంలో ఉన్నటు వంటి ఒక జాతిని నీవు బయపెట్టుటకు (పంపబడ్డావు). వారిలో నిశ్చయముగా పలువురిని గురించి విషయము నిజమైనది. కనుక వారు విశ్వసించరు. వారి మెడలలో మేము నిశ్చయముగా కడియములు వేసి ఉన్నాము. అవి గదువల వరకు వ్యాపించి ఉన్నాయి. అందువలన వారు తలలను పై కెత్తుకొని ఉన్నారు. మేము వారికి ముందు కూడ ఒక అడ్డు ఏర్పరచి ఉన్నాము. వారిపై తెరవేసి ఉన్నాము. అందువలన వారు చూడలేరు.

హుజూర్ (స) వారి తలలపై మట్టిని వేస్తూ వారి ముందు నుండే వెళ్ళిపోయారు. కాని దేవుని మహత్యము వలన వారు వెళ్ళుచున్న కూడ వారిని ఎవరు చూడలేక పోయారు. పైగా వారు కొద్ది కొద్ది సేపటికి తొంగి చూసేవారు. ఆపై ముహమ్మద్ సల్లల్లహు అలైహి వసల్లం తమ పరుపైనే పడుకొని ఉన్నారు అని సంతృప్తిగానే ఉన్నారు. (సీరత్ నబవియ్యత్, లి ఇబ్నే హష్షామ్, పుట 342, 348, బాబ్ హిజ్రతు రసూల్ సల్లల్లాహు అలైహి వసల్లం దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001) (ముహమ్మద్ రసూలుల్లాహ్ వల్లజీనా మఅఉ సంపుటి 3, పుట 74, బాబ్ హిజ్రత్, ప్రచురణ మక్తబల్ మిసర్)( అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 1, పుట 176, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012).

ఈ ఘటనను గూర్చి సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ విధముగా వ్రాసారు: "రాత్రివేళ చిమ్మని చీకటి. వివిద తెగలకు చెందిన దుష్టఖురైష్‌లు హత్య చేయాలనే ఉద్దేశంతో హుజూర్ (స) ఇంటి చుట్టు గుమికూడారు. ఆపై హుజూర్ (స) ఇంటిని ముట్టడి చేశారు. ఉదయం వేళ లేదా రాత్రి ఎప్పుడైన సరే హుజూర్ (స) తమ ఇంట్లో నుండి బయటికి రాగానే ఒక్కసారిగా మూకుమ్మడిగా దాడి చేసి హతమార్చాలని అవకాశం కోసం ఎదురు చూడసాగారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కొంత మంది అవిశ్వాసుల సామాగ్రి దాచపెట్టబడింది. ఇందుకు కారణం తీవ్ర శత్రుత్వం ఉన్నా కూడ అవిశ్వాసులలో అనేకులు తమ వస్తువులను సత్యవంతులు, న్యాసవంతులైన హుజూర్ (స) వద్ద దాచుకునేవారు. కావున హుజూర్ (స) హజ్రత్ అలీ రజిను ఆ సామాగ్రిని వాటి వాటి యజమానులకు అప్పగించి వారికి వారి లెక్కలను చూపించమని ఆదేశించారు. అంతేగాకుండా వారి సామాగ్రిని వారికి అప్పగించకుండా మక్కా నుండి బయలు దేరకూడదు అని ప్రత్యేకముగా చెప్పారు. ఆ తరువాత హుజూర్ (స) వారితో ఇలా అన్నారు. నీవు నా పరుపై పడుకొనుము. దేవుని దయ వలన ఎలాంటి ఇబ్బంది ఎదురు కాదు అనే ధైర్యాన్ని, నమ్మకాన్ని కల్పించారు. ఫలితముగా హజ్రత్ అలీ రజి ఆ పరుపై పడుకున్నారు. హుజూర్ (స) వారిపై తమ ఎరుపు రంగులో ఉన్న దుప్పటిని కప్పారు. ఆ తరువాత హుజూర్ (స) అల్లాహ్ పేరును ఉచ్చరిస్తూ ఇంట్లో నుండి బయలు దేరినారు. ఆ సమయంలో కూడ ముట్టడి చేసినవారు హుజూర్ (స) గుమ్మంనకు ఎదురుగానే ఉన్నారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రాత్రి వేళ ఇంత త్వరగానే ఇంట్లో నుండి బయటికి వస్తారు అని ఊహించలేక పోయారు. వారు ఆ సమయంలో ఎంత నిర్లక్ష్యముగా ఉన్నారంటే హుజూర్ (స) వారి తలలపై మట్టిని విసురూతు వారి మధ్యలో నుండే వెళ్ళిపోయారు. కాని వారు గుర్తించలేక పోయారు. ..... హుజూర్(స) ఇంటిని ముట్టడి చేసిన ఖురైష్‌లు కొద్ది కొద్ది సమయం తరువాత హుజూర్ (స) ఇంట్లోకి త్రొంగిచూసేవారు. కాని హజ్రత్ అలీ రజి హుజూర్ (స) పరుపై పడుకొని ఉండడాన్ని చూసి సంతృప్తిగా ఉండేవారు. కాని ఉదయం వేళ వారి నుండి హుజూర్ (స) తప్పించుకొని పోయారు అని తెలియగానే వారు నలువైపుల పరుగులు తీస్తారు. మక్కా వీధులలో, అనుచరులల ఇళ్ళలో వేదకడం ప్రారంభిస్తారు. కాని ఎలాంటి ఆచూకి తెలియరాదు. ఆ కోపంలో వారు హజ్రత్ అలీ రజిను పట్టుకొని కొట్టారు. " (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) , హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పుట 236-237).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ విషయాన్ని గూర్చి ఈ విధముగా తెలిపారు. "ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో అయిష్టముగా తమ పురాతన నగరాన్ని వదిలి వెళ్ళుచున్నప్పుడు, శత్రువులు హుజూర్ (స)ను హత్య చేయాలనే సంకల్పంతో హుజూర్ (స) ఇంటిని చుట్టు ముట్టినప్పుడు

అప్పుడు ఒక ప్రాణత్యాగి, అతని స్వభావమే ప్రేమ మరియు విశ్వాసంతో నిండియున్నది. తన ధైర్యాన్ని ప్రదర్శిస్తూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శభప్రదమైన పరుపుపై పడుకున్నారు. తద్వారా వ్యతిరేకుల గూడచారులకు హుజూర్ (స) వెళ్ళిపోయినా ఎలాంటి సమాచారం తెలియకుండ ఉండవచ్చును. వారు కూడ వీరే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అని భ్రమించి వారు హత్య చేయుటకు ఇక్కడే ఉండాలని నిర్ధారించారు.

కస్ బహోరే కసే నది హద్ జాన్ నఫాషా నద్
ఇష్కే అస్త్ కే ఈ కార్ బసద్ సిద్ఖే కునానద్

(సూర్మ చష్మయే ఆర్యా, రూహానీ ఖజాయిన్ సంపుటి 2, పుట 64-65 అనుబంధం)

అనగా ఏ వ్యక్తి కూడ మరొకరి కోసం తన తలను నరకించుకోడు, ప్రాణాలు ఇవ్వడు. ఈ పనిని కేవలం అభిమానము. మానవ స్వభావపు స్వచ్ఛతయే చేయిస్తుంది.

మొత్తానికి ఈ సమయాన్ని గూర్చిన కథనాలు ఈ విధముగా గలవు. వాటిలో కొన్ని వ్యత్యాసాలు కూడ ఉన్నాయి. కొన్ని కథనాలలో రాత్రి ప్రారంభపు వేళ, మరికొన్ని కథనాలలో మధ్య రాత్రి వేళ, మరికొన్ని కథనాలలో తెల్లవారు చుండగా అని గలదు. మొత్తానికి ఏ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఇంటి నుండి బయటికి వచ్చారు అనే అంశాన్ని గూర్చిన కథనాలను నేను మీ ముందు ప్రవేశపెట్టుచున్నాను.

ఒక కథనములో ఈ విధముగా గలదు: హుజూర్ (స) రాత్రివేళ మూడు భాగాలు గడిచిపోయిన తరువాత ఇంట్లో నుండి బయటికి వచ్చారు. ఈ విషయాన్ని ముహమ్మద్ హుస్సేన్ హైకల్ ఈ విధముగా వ్రాసారు: రాత్రి మూడు భాగాలు గడిచిపోయినా తరువాత హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అవిశ్వాసులు నిర్లక్ష్యంతో ఉన్నారని గ్రహించి హజ్రత్ అబూబకర్ రజి ఇంటివైపు బయలు దేరినారు. అక్కడి నుండి వారు ఇద్దరు ఇంటి వెనుక తలుపులు తెరుచుకొని దక్షిన దిక్కున ఉన్నటు వంటి సూర్ గుహ వైపు వేగంగా నడిచారు. (హయాత్ ముహమ్మద్, ముహమ్మద్ హుస్సైన్ హైకల్ పుట 223-224, అల్ ఫసలు ఆషిర్, హిజ్రతు రసూలలు, అత్తబాఅతు అర్బఅ అష్రతు దారుల్ మఅరుఫ్)

మరొక కథనములో హుజూర్ (స) అర్ధరాత్రి వేళ బయటికి వెళ్ళినట్లు గలదు. దలాయిలే నభువ్వత్‌లో ఈ విధముగా లిఖించబడి ఉన్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజి అర్ధరాత్రి దాటిన తరువాత సూర్ గుహవైపు ప్రయాణించారు. (దలాయిలే నభవియ్యత్, లిల్ బెహుఖీ సంపుటి 2, పుట 465-466, బాబ్ ముక్రముల్ ముషిరికీన్ బ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం.. ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహిరూత్ 2002)

మదారిజే నభువ్వత్‌లో ఈ విధముగా గలదు. " హుజూరే అక్రం సల్లల్లాహు అలైహి వసల్లం వేకువజామున ప్రస్థానం చేయాలని నిశ్చయించుకున్నప్పుడు రాత్రి వేళనే హజ్రత్ అలీ ముర్తజా కర్రమ అల్లాహ్ వజ్‌హుహుతో ఇలా అన్నారు. ఈ రోజ రాత్రి నీవు ఇక్కడే పడుకొనుము. తద్వారా అవిశ్వాసులు మోసపోవుదురు. వారికి వాస్తవ స్థితి గతులు తెలియకుండును. ( మదీరిజున్నబువ్వత్, షేక్ అబ్దుల్ హఖ్, ముహద్దిస్ దిహ్ల్వీ, ఉర్దూ అనువాదం గులాం మోయినొద్దీన్ నయీం సంపుటి 2, పుట 83, ప్రచురణ షబ్బీర్ బరాదర్ ఉర్దూ బాజార్ లాహోర్).

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రాత్రిప్రారంభపు వేళలోనే ఇంట్లో నుండి బయటికి వచ్చారని పేర్కొన్నారు. వివరాలలోకి వెళ్ళినచో " ముట్టడి చేసినవారు హుజూర్ (స) గుమ్మం ముందు ఉన్నారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంత త్వరగా రాత్రివేళలో ఇంట్లో నుండి బయటికి వెళ్ళుతారని వారు భావించలేక పోయారు. ఆ సమయంలో వారు ఎంతగా నిర్లక్ష్యంతో ఉన్నారనగా, హుజూర్ (స) వారి తలలపై మట్టిని వేస్తూ వారి మధ్యలో నుండే వెళ్ళిపోయారు. కాని ఆ విషయం వారికి తెలియరాలేదు. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో నిశబ్దముగా గాని వేగంగా మక్కా వీధులను దాటుచూ వెళ్ళారు. కొంత సమయంలో మక్కా నగర జన జీవన ప్రాంతాన్ని దాటి వారు సూర్ గుహవైపు వెళ్ళునట్టి మార్గమును అనుసరించారు. హజ్రత్ అబూబకర్ రజి కూడ ముందుగా అనుకున్నట్లుగానే మార్గ మధ్యలో కలిసారు. " (సీరత్ ఖాతమున్నబియ్యీన్ , హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు. పుట 237).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇతర కొన్ని కథనాలను ఆధారం చేసుకొని ఇలా తెలిపారు: "మక్కా వారు హుజూర్ (స)ను హత్య చేయాలనే సంకల్పంతో హుజూర్ (స) ఇంటి ముందుకు చేరుకున్నారు. హుజూర్ (స) ప్రస్థానం చేయు సంకల్పంతో చీకటి పడిన తరువాత తమ ఇంట్లో నుండి బయటికి వస్తున్నారు. ఆ తరుణంలో వారి సంకల్పానికి చెందిన విషయం గురించి తప్పకుండా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసి ఉండవచ్చునని తప్పకుండా సంకోచంలో పడి ఉండవచ్చును. అయినా కూడ హుజూర్ (స) వారి ముందు నుండే వెళ్ళుచుండగా వారు మాత్రం ఇతడు మరొకరై ఉండవచ్చును అని భావించ వచ్చును. అంతేగాకా ఆ వ్యక్తిపై దాడిచేయుటకు బదులుగా ముహమ్మద్ సల్లలాహు అలైహి వసల్లంకు వారి పన్నాగం గురించి తెలియకూడదనే ఉద్దేశంతో చాటుగా దాక్కొవడానికి ప్రయత్నించి ఉండవచ్చును. ఆ రాత్రి కంటే ముందు రోజే హుజూర్ (స)కు తోడుగా హజ్రత్ అబూబకర్ రజి ప్రస్థానం చేయుదురనే విషయం తెల్పబడింది. కావున వారు రజి కూడ హుజూర్ (స)తో కలిసిపోయారు. అలా ఇద్దరు కలసి కొంత సమయంలోనే మక్కా నుండి వెళ్ళిపోయారు. " (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 222-223).

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉదయం వేళ ఇంట్లో నుండి బయలుదేరినారు. ఈ విషయాన్నే వారు (అ) ఈ విధముగా తెలిపారు: " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్ళుచుండగా అవిశ్వాసులు చూడలేదు. వాస్తవానికి అది ఉదయం వేళ. అవిశ్వాసులందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటిని చుట్టు ముట్టారు. కావున దేవుడు యాసీన్ అధ్యాయంలో తెల్పినట్లుగా వారి అందరి కన్నులపై పరదా వేసినాడు. ఆపై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి తలలపై మట్టిని వేస్తూ వెళ్ళారు. " (సుర్మా చష్మా ఆర్యా, రూహానీ ఖజాయిన్ సంపుటి 2, పుట 66 అనుబంధం)

మొత్తానికి అనేక కథనాలు గలవు. వాటన్నింటి సారంశమేమనగా అవిశ్వాసులకు వెళ్ళే విషయం తెలియలేదు. అదే విధముగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటి నుండి బయలుదేరి ఎక్కడి వెళ్ళారు అనే విషయంలో కూడ అనేక భిన్న కథనాలు గలవు.

ఒక కథనములో ఈ విధముగా గలదు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఇంటి నుండి హజ్రత్ అబూబకర్ రజి తమ ఇంటి నుండి బయలుదేరి ఉండవచ్చును. కాని ఇరువురు మార్గమధ్యలో కలుసుకోని సూర్ గుహవైపు వెళ్ళారు. (తారీఖే తబ్రీ, సంపుటి 1, పుట 568, తారీఖే మా ఖబలుల్ హిజ్రత్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహిరూత్ 1987).

మరొక కథనములో ఈ విధముగా గలదు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఇంటి నుండి సూర్ గుహవైపు బయలు దేరినారు. కొంత సమయం తరువాత హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ (స) ఇంటికి చేరుకోగా, హజ్రత్ అలీ రజి వారికి హుజూర్ (స) సూర్ గుహ వైపు వెళ్ళిన విషయాన్ని తెల్పుచూ మీరు కూడ త్వరత్వరగా హుజూర్ (స)ను అనుసరించండి అని అన్నారు. కావున హజ్రత్ అబూబకర్ రజి కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరిస్తూ వెళ్ళారు. (సీరతుల్ హల్బియా సంపుటి 2, పుట 47, బాబ్ అర్జ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం .. దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహిరూత్ 2008)

ఏది ఏమైనప్పటికి ఈ కథనము బలహీన కథనమని అర్థమవుతుంది. ఈ కథనం ద్వారా తెలియునదేమనగా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి కోసం ఎదురు చూడసాగారు. వారు ఆలస్యం చేశారు. పైగా దైవ ప్రవక్తసల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కడికి వెళ్ళారు అనే విషయం హజ్రత్ అబూబకర్ రజికు తెలియదు. హజ్రత్ అలీ రజియే వారికి వివరంగా చెప్పారు. ప్రస్థానం వంటి గోప్యమైన రహస్యమైన ప్రయాణం విషయంలో హజ్రత్ అబూబకర్ రజి వంటి బాధ్యత గల వ్యక్తి ఇంతగా నిర్లక్ష్యం వహించారు అనడం సరికాదు. అందుకే ఈ కథనము కంటే ఇతర కథనాలను సరైనవిగా భావించి రచయితలు వాటిని పొందుపర్చారు. అవి సరైనవిగా, సమంజసమైనవిగా అర్థమవుతాయి. ఎందుకనగా వాటి ప్రకారం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఇంటి నుండి బయలు దేరి నేరుగా హజ్రత్ అబూబకర్ రజి ఇంటికి చేరుకున్నారు. అక్కడి నుండి హజ్రత్ అబూబకర్ రజిను వెంటబెట్టుకొని సూర్ గుహవైపు నడిచారు. (సీరతుల్ హలబియతు, లి ఇబ్నే హష్షామ్, పుట 343, హిజ్రతు రసూలు(స) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహిరూత్ 2001).

ఆ సమయంలో హజ్రత్ అబూబకర రజి గారి ఇద్దరు సహసవంతురాలైన కుమార్తేలు హజ్రత్ ఆయిషా రజి మరియు హజ్రత్ అస్మా రజిలు ప్రయాణం కోసం

త్వరత్వరగా భోజనాన్ని తయారు చేశారు. అందులో ఫ్రై చేసిన మేక మాంసంను కూడ సిద్ధం చేశారు. పరిస్థితుల దృష్ట్యా, మరియు త్వరగా వంటలు చేయు క్రమంలో వారికి చర్మపు సంచిని కట్టుటకు ఏమియు దొరకనందున హజ్రత్ అస్మా రజి తమ నితాఖ్‌ను అనగా నాడను తీసి దానిని రెండు ముక్కలు చేసి ఒకదానితో అన్నం ఉన్నటు వంటి తోలు సంచి మూతిని కట్టగా మరొక దానితో మంచి నీటి సంచి మరియు ఇతర పిండి పదార్థాలతో కూడిన సంచి మూతిని కట్టారు. (సహి బుఖారి, కితాబుల్ జిహాద్ వసీర్, బాబ్ హమలు జ్జాద ఫి సఫరి... కథనము 2979) ( షరఅ జర్కాని అలల్ మవాహిబు లిలుద్దని, సంపుటి 2, పుట 107, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996).

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ అభిమానం, ప్రేమతో కూడిన క్షణాలను చూస్తూ ఇలా అన్నారు. ఓ అస్మా! నీ ఈ నాడకు బదులుగా అల్లాహ్ తాలా స్వర్గములో నీకు రెండు నాడలను ఇచ్చును. అనగా నడుముకు కట్టుకొను త్రాడు, బట్టలను బిగుతూ చేసుకోవడానికి వాడుతారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ప్రవచనం వలన తరువాత కాలంలో హజ్రత్ అస్మా రజి ను జాతల్ నతాఖైన్ అని పిలువసాగారు. (సుబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 3, పుట 239, జమాఅ అబువాబుల్ హిజ్రత్ ఇలల్ మదీనతు.. దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేయుచున్న తరుణంలో నెమ్మదిగా ఈ సూక్తిని పఠిస్తూ ముందుకు వెళ్ళారు. వ ఖుల్ రబ్బి అద్ఖిల్‌ని ముద్ఖల సిద్ఖిన్ వ్వ అఖ్‌రిజ్‌ని ముఖ్‌రజ సిద్ఖిన్ వ్వజ్ అల్ ల్లి మన్‌ల్లదున్‌క సుల్‌తానన్ నసీర (బనీ ఇస్రాయీల్: 81) అనగా నీవిట్లనుము: " ఓ నా ప్రభువు! నా ప్రవేశము సత్యముతో నుండునట్లు నన్ను ప్రవేశింపజేయుము. నా బయలు దేరుట సత్యముతో నుండునట్లు నన్ను వెడల నిమ్ము. నీ సన్నిధి నుండి నా కొరకు బల వంతమైన సహాయకుడిని ప్రసాదించుము." (ఖలీఫతుల్ అవ్వల్ అబూబకర్ సిద్దీక్ లిల్ దక్తూర్ అలీ ముహమ్మద్ సేలాబి, పుట 47, దారుల్ మాఅరుఫతు బెహ్రూత్ 2006)

అదే విధముగా ఈ క్రింది దుఆను గూర్చిన కథనము కూడ మనకు లభిస్తుంది.

اَلْحَمْدُ لِلّٰهِ الَّذِیْ خَلَقَنِیْ وَلَمْ أَكُ شَيْئًا، اَللّٰهُمَّ أَعِنِّیْ عَلٰی هَوْلِ الدُّنْيَا، وَبَوَائِقِ الدَّهْرِ، وَمَصَائِبِ اللَّيَالِیْ وَالْأَيَّامِ۔ اَللّٰهُمَّ اصْحَبْنِیْ فِیْ سَفَرِیْ، وَاخْلُفْنِیْ فِیْ أَهْلِیْ، وَبَارِكْ لِیْ فِيْمَا رَزَقْتَنِیْ، وَلَكَ فَذَلِّلْنِیْ، وَعَلٰی صَالِحِ خَلْقِیْ فَقَوِّمْنِیْ، وَإِلٰی رَبِّیْ فَحَبِّبْنِیْ، وَإِلَی النَّاسِ فَلَا تَكِلْنِیْ۔ أَنْتَ رَبُّ الْمُسْتَضْعَفِيْنَ وَأَنْتَ رَبِّیْ، أَعُوْذُ بِوَجْهِكَ الْكَرِيْمِ الَّذِیْ أَشْرَقَتْ لَهُ السَّمٰوَاتُ وَالْأَرْضُ، وَكُشِفَتْ بِهِ الظُّلُمَاتُ، وَصَلُحَ عَلَيْهِ أَمْرُ الْأَوَّلِيْنَ وَالْآخِرِيْنَ، أَنْ يَّحِلَّ بِیْ غَضَبُكَ، أَوْ يَنْزِلَ عَلَیَّ سُخْطُكَ، أَعُوْذُ بِكَ مِنْ زَوَالِ نِعْمَتِكَ، وَفُجَاءَةِ نِقْمَتِكَ، وَتَحَوُّلِ عَاقِبَتِكَ وَجَمِيْعِ سُخْطِكَ۔ لَكَ الْعُتْبٰی خَيْرَ مَا اسْتَطَعْتُ، وَلَا حَوْلَ وَلَا قُوَّةَ إِلَّا بِكَ۔

నన్ను పుట్టించినటు వంటి ఆ అల్లాహ్‌కే సకల సంకీర్తనలు. నేనొక సాధారణ వ్యక్తిని. ఓ అల్లాహ్! ప్రాపంచిక భయాందోళనల నుండి, కాలానికి చెందిన కష్టాల నుండి, రాత్రింభవళ్ళకు చెందిన ఇబ్బందుల నుండి కాపాడుటకు నీవే నాకు సహాయం ను అందించుము. ఓ అల్లాహ్! నా ప్రయాణంలో, నా మిత్రుడివి కమ్ము. నా కుటుంబ సభ్యులలో నాకు ప్రాతినిథ్యం వహించుము. నీవు నాకు అనుగ్రహించిన దానిలో నాకు శుభములను కల్పించుము. నన్ను నీ అనుసరణలోనే నడిపించుము. నా శ్రేష్టగుణగణాలపై నన్ను పటిష్టముగా నిలుచుము. నా సంరక్షకుడికి నన్ను అభిమానిని చేయుము. నన్ను ప్రజలకు అప్పగించకుము. నీవు బలహీనల సంరక్షకుడవు. నీవు నా సంరక్షకుడువు. నీ ప్రకాశవంతమైన తేజస్సుతో దేని ద్వారనైతే భూమ్యాకాశములు ప్రకాశించబడుతాయో, దేని ద్వారనైతే అంధాకారములు దూరమైపోతాయో, దేని ద్వారనైతే పూర్వీకులు మరియు రాబోవు తరాల వారి వ్యవహారాలు చక్కదిద్దబడుతాయో నేను దాని అభయములోకి వచ్చెదను. నీ కోపతాపాలు, నీ అయిష్టాలు నాపై పడకుండును గాకా!. నీ అనుగ్రహాలు వృధా కావడం, నీవు అకస్మాత్తుగా ప్రతీకారం తీర్చుకోవడం, నా గురించి నీ చివరి తీర్మాణం మారిపోకుండ ఉండడం కోసం నేను నీ అభయంలోకి వచ్చెదను.

షరహ్ జర్కానిలో ఈ విధముగా గలదు: తహ్‌వ్వులి ఆఖిబతిక కి బదులుగా తహ్‌వ్వులి ఆఫియతిక అనే పదాలు గలవు. దాని అర్థమేమనగా నీవు అనుగ్రహించిన రక్షణ కనుమరుగు కాకుండా, నీ అన్ని అయిష్టాల నుండి, నేను చేపట్టు నట్టి అన్ని ప్రయోజనాలలో నీ ప్రీతియే గలదు. పాపముల నుండి దూరముండుటలో ఎలాంటి సాకులేదు. సత్కార్యములను ఆచరించుటకు ఎలాంటి శక్తి లేదు. కాని నీ అనుగ్రహంతోనే. (సుబూలుల్ హుదా వ ర్రిషాద్, సంపుటి 3, పుట 243, ఫి హిజ్రతి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం .. దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993). (షరఅ జర్కాని సంపుటి 2, పుట 110, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996)

ఖానా కాబా వెనుక భాగం నుండి వెళ్ళుచు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి మక్కా వైపు తమ శుభప్రదమైన ముఖమును త్రిప్పుచూ ఆ నగరాన్ని ఉద్దేశించి ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! ఓ మక్కా ! నీవు దేవుని భూభాగాలలో నాకు అత్యంత ఇష్టమైనదానివి. నీవు అల్లాహ్ భూభాగాలలో అన్నింటి కంటే ఎక్కువ అల్లాహ్‌కు ఇష్టమైనదానివి. నీ ప్రజలు నన్ను బలవంతముగా ఇక్కడి నుండి వెళ్ళగొట్టనిచో నేను ఎన్నడు వెళ్ళేవాడిని కాను. (ముహమ్మద్ రసూలుల్లాహ్ వల్లజీన మఅఉ లి అబ్దుల్ హమీఃద జూదతు స్సహారతు సంపుటి 3, పుట 59, అల్ హిజ్రతు మక్తబతుల్ మిసర్. )

ఇమాం బెహుఖీ ఇలా వ్రాసారు: సూర్ అనే గుహవైపు ప్రయాణిస్తున్నప్పుడు హజ్రత్ అబూబకర్ రజి అప్పుడప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ముందుగా, అప్పుడప్పుడు వెనుకకు నడిచేవారు. అప్పుడప్పుడు హుజూర్ (స)కు కుడివైపున, అప్పుడప్పుడు హుజూర్ (స)కు ఎడమ వైపున నడిచేవారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అలా ఎందుకు నడుస్తున్నావు అని అడుగగా, ఓ రసూలుల్లాహ్! ఎవరైన ముందు నుండి వస్తారేమోనని అనిపించినప్పుడు నేను మీ ముందు నడుస్తున్నాను. ఎవరైన మీకు వెనుక నుండి దాడి చేస్తారేమోనని అని పించినప్పుడు నేను మీ వెనుకాల నడుస్తున్నాను. అప్పుడప్పుడు కుడివైపు ఎడమవైపు ఇలా అన్ని వైపుల నుండి మీకు రక్షణ కల్పించడం కోసం ప్రయత్నిస్తున్నాను అని సమాధానం ఇచ్చారు. (సుబూలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 3, పుట 240, అల్ బాబ్ అర్బఅ ఫి హిజ్రతు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)

మరొక కథనములో ఈ విధముగా గలదు సూర్ గుహ వరకు చేరుకునేలోగ ఆ పర్వత ప్రయాణంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పాదాలు గాయపడ్డాయి. (ముహమ్మద్ రసూలుల్లాహ్ వల్లజీనా మఅఉ లి అబ్దుల్ హమీద్ జూదతు స్సహార్, సంపుటి 3, పుట 59, హిజ్రత్ ముక్తబతు మిసర్).

మరొక కథనములో ఈ విధముగా గలదు: మార్గ మధ్యలో ఒక రాయి తగలడం వలన హుజూర్ (స) పాదాలు గాయపడ్డాయి. (తారీఖు తిబ్రి, సంపుటి 1, పుట 568, తారీఖుల్ మా ఖబలుల్ హిజ్రత్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియ్ బెహ్రూత్ 1987)

సూర్ గుహకు చేరుకున్న తరువాత హజ్రత్ అబూబకర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా అన్నారు. మీరు ఇక్కడే ఉండండి. ముందుగా నేను లోనికి వెళ్ళి గుహను శుభ్రపరుస్తాను. ఏదైన విష జంతువులు ఉన్నచో ముందుగా నేను వాటిని ఎదుర్కొంటాను. ఆ తరువాత వారు లోనికి వెళ్ళి గుహను శుభ్రం చేశారు. రంధ్రాలన్నింటిని వస్త్రపు ముక్కలతో మూసివేశారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను లోనికి ఆహ్వానించారు. మరల ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజి తొడపై తల పెట్టి పడుకున్నారు. బహుశా మూసి వేయడానికి వస్త్రము సరిపోలేదా లేక కనిపించలేదా మొత్తానికి ఆ రంధ్రాన్ని కప్పి పుచ్చడానికి హజ్రత్ అబూబకర్ రజి తమ పాదాన్ని అడ్డుగా పెట్టారు.

మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆ రంధ్రములో నుండే తేలు లేదా పాము వారిని కరుస్తుండేను. కాని హజ్రత్ అబూబకర్ రజి కదిలినచో దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు విశ్రాంతిలో ఎక్కడ భంగపాటు కల్గుతుందో అనే ఆలోచనతో కదలకుండా అలాగే కూర్చున్నారు.

మొత్తానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కన్నులు తెరిచిచూడగా హజ్రత్ అబూబకర్‌రజి ముఖపు రంగుమారిపోయింది. ఆ మార్పును చూసి ఏమైంది? అని అడిగారు. అప్పుడు జరిగిన ఒదతయు చెప్పారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ శుభప్రదమైన ఉమ్మును తీసి ఆ కాటు వేసిన చోట రాయగా కొద్ది సమయంలోనే వారి కాలు ఏమి కానట్లుగా సాధరణముగా మారిపోయింది.

(షరఅ జర్కాని సంపుటి 2, పుట 121, బాబ్ హిజ్రతుల్ ముస్తఫా వ అస్‌హాబిహి ఇలల్ మదీనతి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996).

మరోవైపు మక్కాకు చెందిన మరియు హుజూర్ (స) ఇంటిని ముట్టడి చేసిన ఖురైష్‌లను చూసి అక్కడి నుండి వెళ్ళుచున్న ఒక వ్యక్తి మీరు ఇక్కడ ఎందుకున్నారు? అని అడిగాడు. అందుకు వారు సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆ వ్యక్తి వారితో ఇలా అన్నాడు. ముహమ్మద్ ఆ వీధులో నుండి వెళ్ళుచుండగా నేను

చూశాను. అందుకు వారు ఆ వ్యక్తిని చూసినవ్వుకున్నారు. ఆపై ఇలా అన్నారు. అతడు ఇంట్లో పరుపై పడుకోనే ఉన్నాడు. మేము క్షణం పాటు అలసి పోకుండా వారిని కనిపెట్టుకుంటూనే ఉన్నాము. ఆ తరువాత చాలా రాత్రి గడిచిన తరువాత వారు తమ వ్యూహం ప్రకారంగా అందరు కలసి ఒక్కసారిగా ఇంట్లోకి ప్రవేశించారు. ఆపై దుప్పటి ఒక్కసారిగా లాగి నిద్రపోతున్న వ్యక్తిని చూడగా అక్కడ హజ్రత్ అలీ రజి కనిపించారు. ముహమ్మద్ ఎక్కడ ? వారిని అడుగగా, నాకు తెలియదని వారు సమాధానం ఇచ్చారు. అందుకు అవిశ్వాసులు వారిని దూషించారు. మందలించారు. ముందుకు వెనుకకు లాగారు, తోసివేశారు. కొంత సేపు తమ ఆధీనంలో ఉంచుకున్న తరువాత వారిని వదిలిపెట్టారు.

మొత్తానికి ఈ కథనము మేరకు హజ్రత్ అలీరజిను ప్రజలు కోపగించు కున్నారు, కొట్టారు, తిట్టారు. అక్కడి నుండి ఆవేశంతో, మండిపడుతూ వెళ్ళిపోయారు. మక్కా వీధులన్నింటిలో ప్రతి ఇంట్లో హుజూర్ (స) కోసం వెదికారు. (తారీఖుల్ ఖమీస్, సంపుటి 2, పుట 10 జికర్ ఖరూజ సల్లల్లాహు అలైహి వసల్లం మఅ అబూబకర్ మిన్ మిక్కత... ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2009)

ఆ క్రమంలోనే వారు హజ్రత్ అబూబకర్ రజి ఇంటికి చేరుకున్నారు. హజ్రత్ అస్మా రజి వారికి కనిపించారు. అబూజహల్ ముందుకు వచ్చి మీ తండ్రి అబూబకర్ ఎక్కడ? అని అడిగాడు. అందుకు అస్మా రజి మా తండ్రి ఎక్కడ ఉన్నారో నాకుతెలియదు అని సమాధానం ఇచ్చింది. అందుకు దుష్ట స్వభావుడైన అబూజహల్ తన చేతిని పైకి ఎత్తి చాలా గట్టిగా హజ్రత్ అస్మా రజి చెంపపై కొట్టాడు. ఆ దెబ్బకు వారి చెవి కమ్మలు విరిగిపోయాయి. ఆపై ఆ కోపంతో రగిలిపోతూనే వారు అక్కడి నుండి వెళ్ళిపోయారు. (సీరత్ నబవియ్యత్, లి ఇబ్నే హష్షామ్, పుట 344, జికర్ హిజ్రతు రసూలుల్లాహ్ , ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2001).

మక్కాను పూర్తిగా జల్లడ పట్టిన ప్రయోజనం లేకపోవడంతో మక్కాకు నలువైపుల మనుషులను పంపారు. మరోవైపు మక్కా నాయకుడు ఉమయ్యా బిన్ ఖలఫ్ స్వయముగా ఒక పాదగుర్తులను కనిపెట్టు వాడిని తీసుకోని తన మిత్రులతో కలసి బయలు దేరినాడు. ఈ గుర్తులను కనిపెట్టువాడు చాలా నేర్పరి అనుటలో ఎలాంటి సంశయం లేదు. అతని నైపుణ్యాన్ని ఎంత పొగిడిన కూడ తక్కువే. ఎందుకనగా ఈ అన్వేషకుడు ఒక్కడే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పాదాల గుర్తులను అనుసరిస్తూ నేరుగా సూర్ గుహ వద్దకు చేరుకున్నాడు. ఆపై ముహమ్మద్ పాదాల గుర్తులు ఈ గుహ వరకే ఉన్నవి. ఇక ముందుకు వెళ్ళడం లేదు. అల్లామా బరాజరి ఈ అన్వేషకుడి పేరును అల్కమ బిన్ కుర్జాగా పేర్కొన్నాడు. ఆపై ఈ విధముగా వ్రాసారు: మక్కా విజయ సందర్భములో అతడు ఇస్లాంను స్వీకరించాడు. సూర్ గుహ ముందు వీరు నిలబడి మాట్లాడుకుంటున్నారు. ప్రస్థానం చేయు ఇద్దరు వ్యక్తులు కేవలం ఆ గుహలోనే దాక్కొవడం గాకుండా వారి మాటలను కూడ వింటున్నారు. హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు. నాకు వారి పాదాలు కూడ కనిపించసాగాయి. దేవుని ప్రమాణం! ఒకవేళ వారిలో ఏ ఒక్కరైన లోనికి త్రొంగి చూసినచో మేము పట్టుబడిపోయేవారము. కాని ఈ భయంకరమైన, కష్టకాలంలో అక్కడ కేవలం ఇద్దరే లేకుండిరి. మూడవ వ్యక్తిగా వారితో వారి దేవుడు ఉన్నాడు. అతని చేతిలోనే భూమ్యాకాశముల అధికారం, సర్వశక్తులు గలవు.

(సుబులుల్ హుదా, వ రిషాద్, సంపుటి 3, పుట 241, ఫి హిజ్రతు రసూలుల్లాహ్ ... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1993)( సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్హాబున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ మనాకిబుల్ ముహాజిరీన వ ఫజలహుం కథనం 3653)

అతడే అక్కడికి ఆ అన్వేషకుడు రాక ముందు అక్కడ ఒక మహత్యమును ప్రదర్శిస్తూ ఒక చెట్టును మొలిపింప జేశాడు. సాలిపురుగును పంపి గుహ ముఖ భాగానికి జాలి పెట్టించాడు. పావురాల జంటను పంపించి తన ఒక గూడును కట్టించాడు. ఆపై వాటితో గ్రుడ్లు పెట్టించాడు.

(మవాహిబ్ లిద్దునియా అల్లామా ఖస్తలానీ సంపుటి 1, పుట 292-293, ప్రచురణ అల్ మక్తబతుల్ ఇస్లామీయ బెహరూత్ 2004)

మొత్తానికి ఆ తరువాత అల్లాహ్ తాలా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సంతృప్తిని కల్గించాడు. లేదా వీటన్నింటిని చూసిన తరువాత అల్లాహ్ తాలా ఆదేశానుసారం హుజూర్ (స) హజ్రత్ అబూబకర్ రజికు సంతృప్తిని కల్గించారు.

ఈ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్.

## దివి 24 డిసెంబర్ జల్సా ప్రథమ రోజు.

ప్రారంభ కార్యక్రమము:-

జల్సా సాలాన ప్రారంభోత్సవ కార్యక్రమము గౌరవనీయులైన మౌలాన ముహమ్మద్ కరీముద్దీన్ షాహిద్ సదర్ సదరంజుమన్ అహ్మదియ్యా ఖాదియాన్ గారి అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. అంతకు ముందు వారు సరిగ్గా 10:00లకు అహ్మదియ్యా పతాకంను ఎగరవేశారు. ఆపై దుఆ చేయించారు. పవిత్ర ఖుర్ఆన్ పారాయణం తారీఖ్ అహ్మద్ లోన్ ఖాటుపూర కశ్మీర్ గారు చదివి వినిపించారు. వారు అన్ఫాల్ అధ్యాయపు 21-26వ సూక్తి వరకు పారాయణం చేశారు. ఆయా సూక్తుల అనువాదంను గౌ॥ జమాల్ షరియ్యత్ అహ్మద్ నూరుల్ ఇస్లాం ఉపాధ్యక్షులు గారు చదివి వినిపించారు. పవిత్ర ఖుర్ఆన్ పారాయణం తరువాత జల్సా అధ్యక్షుల వారు ప్రారంభోత్సవ ప్రసంగం చేశారు. వారు తమ ప్రసంగంలో ఇలా తెలిపారు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా ఆదేశానుసారం 1891లో ఈ జల్సాకు శంఖుస్థాపన చేశారు. కావున ఈ జల్సాలు ప్రాపంచిక జాతరను పోలిన జల్సాలు కావు. వీటి నిర్వాహణ యొక్క ముఖ్య ఉద్దేశము, విశ్వాసం మరియు దైవజ్ఞానములో అభివృద్ధి చెందడం. ఈ విషయమును గూర్చియే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: స్వచ్ఛమైన వారందరు, బైఅత్ చేసిన వారందరు తెలుసుకోవలసిన విషయమేమనగా బైఅత్ యొక్క ఉద్దేశమేమనగా ప్రాపంచిక ప్రేమను తగ్గించుకొని తమ దైవాభిమానాన్ని మరియు తమ ప్రవక్త రసూలు మక్బూల్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమాభిమానాలను తమ హృదయంలో స్థిరపర్చుకోవాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెలిపారు: ఈ జల్సాల వలన కలుగునట్టి ఒక తాత్కాలిక ప్రయోజనమేమనగా, ప్రతి సంవత్సరం నూతనంగా ఈ జమాఅత్లో చేరు సోదరులందరు ఒక నిర్ణయిత తేదిలో ఈ జల్సాలో పాల్గొని తమ పూర్వపు సోదరులను పరిచయం చేసుకుందురు. మరల సభాధ్యక్షుల వారు ఈ విధముగా తెలిపారు. ఇలాంటి ఇస్లామీయ సోధరభావమే ఒక ఐక్య మత్యపు సమాజాన్ని నిర్మించడానికి చాలా ముఖ్యము. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినిస్రిహిల్ అజీజ్ గారు యు.కే జల్సా సాలానలో పాల్గొను అతిథులకు జల్సాలో కొన్ని విశ్వాస భరిత ఘట్టాలను వినిపించారు. వాటిలో నుండి ఒక విశ్వాస ఘట్టాన్ని సభాధ్యక్షుల వారు వినిపించారు. గని కనాకరికి చెందిన అల్ హాజ్ ముహమ్మద్ వకీల్ యాతార గారు ఇలా తెలిపారు. వీరు ధార్మిక వ్యవహారాల ఇన్స్పెక్టర్ జర్నల్గా విధులు నిర్వహిస్తున్నారు. వారు ఇలా తెలిపారు: జల్సా యొక్క ఈ మూడు రోజులలో నన్ను చాలా ప్రభావితుడున్ని చేసిన అంశమేమనగా, అహ్మదియ్యా సభ్యులకు స్వచ్ఛమైన ఇస్లామీయ బోధనలకు అనుసారంగా శిక్షణను ఇవ్వడం జరిగింది. ఇక్కడ ఉన్నటు వంటి అహ్మదియ్యా సోదరులను చూసినచో వీరందరు ఇస్లామీయ సోదరభావానికి ఒక ఉన్నతమైన ఆదర్శమని, ఒకే తల్లి పిల్లల వలే, ఒకే కుటుంబం నుండి వచ్చారా అని అనిపిస్తుంది. అసాధారణమైన పటిష్టమైన వ్యవస్థ. స్వచ్ఛంధ సేవకుల చిరునవ్వుతో కూడిన ఆప్యాయతల పలకరింపు. జల్సా ప్రాంగణంలో ఎవరికి ఎవరు ఎలాంటి ఇబ్బంది కల్గించకుండా రావడం పోవడం. చూపరులకు ఆకాశప్రాణుల వలే తలపించ సాగింది. వీటన్నింటిని చూసిన తరువాత ఒకవేళ నేడు ఏ జమాఅత్ అయినా ఇస్లాంకు ప్రాతినిధ్యం వహించగలదా? అని చూసినచో అహ్మదియ్యా జమాఅత్ ఒక్కటే అందుకు ప్రాతినిధ్యం వహించగలదని చెప్పగలము. మరల వారు ఇలా తెలిపారు: ఇతర ఇస్లామీయ దేశాలతో పాటు నేను సౌది అరబ్ దేశానికి కూడ పదే పదే వెళ్ళుతుంటాను. కాని నేను ఖచ్చితముగా తెలియజేయు విషయమేమనగా నాకు ఇస్లామీయ సోధరత్వంతో కూడిన ఈ వాతవరణం ఎక్కడ కనిపించలేదు. ఇలా చెప్పడానికి నాకు ఎలాంటి సంశయం లేదు. సుమారు 40వేల మందిని ఒకచోట ఏకం చేయడం, ఆ తరువాత నిరంతరం ఇస్లామీయ బోధనలను గూర్చి తెలియజేయడం, ఎలాంటి తగాదాలు, అలజడులు లేకుండా అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమను స్మరించుకుంటూ రోజును గడపడం వంటివి అహ్మదియ్యా జమాఅత్కే సాధ్యమవుతుంది. చివరిలో సభాధ్యక్షుల వారు జల్సా సాలానలో పాల్గొను వారందరి కొరకు నేటి కాలపు అవతార పురుషులు హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దీ మౌవూద్ అలైహిస్సలాం గారు చేసిన దుఆలను చదివి వినిపించి తమ ప్రసంగాన్ని ముగించారు. ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వైభవాన్ని చాటునట్టి ఒక పద్యంను ముర్షిద్ అహ్మద్ డార్ మరియు వారి మిత్రులు కలసి ఎంతో మధురముగా వినిపించారు.

ఆ తరువాత నేటి జల్సా సాలాన యొక్క మొదటి సమావేశంలో మొదటి ఉపన్యాసాన్ని గౌ॥ మౌలాన ఇనాం ఘోరీ నాజిరే ఆలా మరియు అమీరే మఖామి

ఖాదియాన్ గారు చేశారు. వారి ఉపన్యాస శీర్షిక "రాజ్యాధిపతి కొరకు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శం",

ఈ సమావేశపు రెండవ ఉపన్యాసం " అనుచరుల జీవిత చరిత్ర హజ్రత్ ఇమాం హసన్ రజియల్లాహు అన్‌హు మరియు హజ్రత్ మియాc బషీర్ అహ్మద్ రజియల్లాహ్" అనే శీర్షికపై ముహమ్మద్ షరీఫ్ కౌసర్ గారు ఉపన్యసించారు. ఈ ఉపన్యాసం డాక్టర్ అబ్దుల్ ఖాలిఖ్ సాహెబ్ సదర్ మజ్లిస్ అన్సారుల్లాహ్ పాకిస్తాన్ గారిది. దీనిని ముహమ్మద్ షరీప్ కౌసర్ ఉపాధ్యాయులు జామిఅ అహ్మదియ్య ఖాదియాన్ గారు చదివి వినిపించారు. ఈ ఉపన్యసం తరువాత 12 గంటలకు ఈ ప్రారంబోత్సవ కార్యక్రమం ముగిసిపోయింది.

జుమా నమాజ్:–

జల్సా ప్రాంగణంలో జుమా నమాజ్ కొరకు మొదటి అజాన్ 1:00లకు ఇచ్చారు. 1:30లకు జుమా ప్రసంగాన్ని ప్రారంభించారు. జుమా నమాజ్‌ను గౌ॥ హాఫిజ్ మక్దూమ్ షరీఫ్ గారు నాయబ్ నాజిర్ ఆలా గారు చదివించారు. జుమా ప్రసంగంలో హుజూర్ అన్వర్ జుమా ప్రసంగపు సారాంశాన్ని వినిపించారు.

మొదటి రోజు రెండవ సమావేశం:–

మొదటి రోజునాటి రెండవ సమావేశ కార్యక్రమము మధ్యాహ్నం 2:00లకు ప్రారంభించారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా గౌ॥ జలాలొద్దీన్ నయ్యర్ సదర్ మజ్లిస్ తహ్‌రీకే జదీద్ ఖాదియాన్ గారు కొనసాగారు. ముర్షిద్ అహ్మద్ డార్ ఉస్తాద్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్ గారు ఆరాఫ్ అధ్యాయపు సూక్తి 55–59 వరకు పఠించగా, ఆయా సూక్తుల అనువాదంను గౌ॥ మౌల్వీ సయ్యద్ కలీమొద్దీన్ గారు మర్కజీ ఖాజి దారుల్ ఖజా ఖాదియాన్ గారు తఫ్సీరే సఘీర్ ద్వారా చదివి వినిపించారు. ఆ తరువాత గౌ॥ నస్రుమినల్లాహ్ నాయబ్ నాజిర్ అమూరే ఆమా ఖాదియాన్ గారు సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి పద్యాన్ని చదివి వినిపించారు.

ఈ సమావేశంలో ఉలమాలు రెండు ఉపన్యాసాలు చేశారు. మొదటి ఉపన్యాసం మౌలాన ముహమ్మద్ కరీమొదీద్దన్ షాహిద్ సదర్ సదరంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్ గారు "దైవ నిదర్శనం దుఆల స్వీకరణల రూపంలో" అనే శీర్షికపై చేశారు.

రెండవ ఉపన్యాసం గౌ॥ కే తారీఖ్ అహ్మద్ గారు సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య భారత్ గారు " భవితారల వారి శిక్షణ మరియు ఖిలాఫత్ అహ్మదియ్య అనే శీర్షికపై ఉపన్యసించారు. ఆ తరువాత అధ్యక్షుల వారి అనుమతితో మొదటి రోజు రెండవ సమావేశం ముగింపు చేరుకున్నది.

**దివి25 డిసంబర్ 2021 రెండవ రోజు:–**

**రెండవ రోజు మొదటి సమావేశం:–**

రెండవ రోజు నాటి మొదటి సమావేశం సరిగా 10:00లకు ప్రారంభమైనది. ఈ సమావేశానికి అధ్యక్షులుగా గౌ॥ షిరాజ్ అహ్మద్ నాయబ్ నాజిర్ ఆలా జునీబి హింద్‌గారు కొనసాగారు. పవిత్ర ఖుర్‌ఆన్ పారయణంను హాఫిజ్ ఫారూఖ్ గారు బఖరహ్ అధ్యాయపు 262–265వ సూక్తులను చేశారు. ఆయా సూక్తుల అనువాదంను గౌ॥ ముహమ్మద్ నసర్ ఘోరి నాయబ్ ఇంచార్జ్ నూరుల్ ఇస్లాం గారు తఫ్సీరే సఘీర్ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తఆగాలా అన్‌హు నుండి చదివి వినిపించారు. ఆ తరువాత గౌ॥ అబ్దుల్ వాసిఅ మల్కాన గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు రచించిన పద్యం "నూరే పుర్ఖాన్ హై జో సబ్ నూరోc సే అజ్‌లా నిక్‌లా" మధుర స్వరంతో వినిపించారు. ఆ తరువాత ఈ సమావేశంలో ఉలమాలు మూడు ఉపన్యాసాలు చేశారు.

మొదటి ఉపన్యాసం గౌ॥ అతా ఇలాహి అహసన్ ఘోరి నాజిం తామిరాత్ గారు "సీరత్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖుర్‌ఆన్ మజీద్ పట్ల హుజూర్ (అ)కు ఉన్నటు వంటి ప్రేమ మరియు ఖుర్‌ఆన్ కు సేవ" అనే శీర్షికపై ఉపన్యసించారు.

ఈ సమావేశపు రెండవ ఉపన్యాసంను గౌ॥ మౌలాన రఫీఖ్ అహ్మద్ భేగ్ నాజిర్ బైతుల్ మాల్ ఆమద్ ఖాదియాన్ గారు " ఆర్థిక త్యాగాల ప్రాధాన్యత ఆc హజ్రత్ సల్లల్లహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుల రూపంలో" అనే శీర్షికపై చేశారు.

ఈ సమావేశపు మూడవ ఉపన్యాసం మౌలాన ముహమ్మద్ హమీద్ కౌసర్ నాజిర్ దావతే ఇలాల్లహ్ ఉత్తర భారత దేశం గారు "సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహల్ అజీజ్ గారి ఆమోధయోగ్యవమైన దుఆల విశ్వాస, నమ్మక భరితమైన ఘట్టాలు" అనే శీర్షికపై ఉపన్యసించారు.

రెండవ రోజు నాటి రెండవ సమావేశం:–

రెండవ రోజు నాటి రెండవ సమావేశానికి అధ్యక్షులుగా సయ్యద్ తన్వీర్ అహ్మద్ సదర్ మజ్లిస్ వఖ్ఫేజదీద్ గారు కొనసాగారు. ఈ సమావేశంలో పవిత్ర ఖుర్‌ఆన్ పారయణంను ఉమైర్ అబ్బాస్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్ విద్యార్థి సఫ్ అధ్యాయపు 7–10వ సూక్తులను పఠించగా, వాటి అనువాదంను గౌ॥ ఖమరుల్ హఖ్ ఖాన్ గారు చదివి వినిపించారు. ఆ తరువాత గౌ॥ రిజ్వాన్ అహ్మద్ ఉస్తాద్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్ గారు సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పద్యంలో నుండి కొన్ని పంక్తులను మధుర స్వరంతో చదివి వినిపించారు.

తరువాత గౌ॥ మునీర్ అహ్మద్ ఖాదిమ్ గారు ఎడిష్నల్ నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ జునీబి హింద్ గారు " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి భవిష్యవాణుల రూపంలో అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి" అనే శీర్షికపై ఉపన్యసించారు.

ఆ తరువాత జల్సా ప్రాంగణంలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అక్టోబర్ 9, 2021న జల్సా సాలాన జర్మని యొక్క ముగింపు కార్యక్రమమును ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని సభికులకు వినిపించారు.

దివి 26 డిసంబర్ 2021 జల్సా యొక్క మూడవ రోజు:–

మూడవ రోజు యొక్క మొదటి సమావేశం:–

మూడవ రోజు నాటి మొదటి సమావేశానికి గౌ॥ మౌలాన హమీద్ కౌసర్ నాజిర్ దావతే ఇలల్లాహ్ షుమాలి హింద్ గారు అధ్యక్ష్యతను వహించారు. పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణం కొరకు హాఫిజ్ సయ్యార్ అహ్మద్ ముబల్లిఘ్ సిల్‌సిలా గారు అన్నిసా అధ్యాయపు 58–60వ సూక్తిని చదివి వినిపించగా, ఆయా సూక్తుల అనువాదంను గౌ॥ మౌల్వీ మజ్‌హర్ అహ్మద్ వసీం గారు నాయబ్ అఫ్సర్ జల్సా సాలాన ఖాదియాన్ గారు చదివి వినిపించారు. ఆ తరువాత సయాద్ అహ్మద్ మల్కాన మురబ్బి సిల్‌సిలా మధుర స్వరంతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పధ్యపు పంక్తులను వినిపించారు.

ఆ తరువాత మొదటి ఉపన్యాసం గౌ॥ జావేద్ అహ్మద్ లోన్ నాజిర్ దీవాన్ సదర్ అంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్ గారు "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి హెచ్చరికలు మరియు శుభవార్తలతో కూడిన భవిష్యవాణులు నేటి కాలంను అనుసరించి " అనే శీర్షికపై ఉపన్యసించారు.

ఈ సమావేశపు రెండవ ఉపన్యాసం గౌ॥ షిరాజ్ అహ్మద్ ఎడిష్నల్ నాజిర్ ఆలా జునూబి హింద్ గారు " ఇస్లాం ప్రచారం కొరకు నేటి కాలపు నూతన అవిష్కరణలు" అనే శీర్షికపై ఉపన్యసించారు.

అదే విధముగా ఈ సమావేశపు మూడవ ఉపన్యాసంను గౌ॥ హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్ నాయబ్ నాజిర్ ఆలా మరియు నాజిర్ నషర్ వ ఇషాఅత్ ఖాదియాన్ గారు "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖులాఫాయే కరాం రచనలు మరియు జమాఅత్ పత్రికలు, సంచికలు పఠనపు ప్రాధాన్యత" అనే శీర్షికపై ఉప్యనసించారు.

ఈ ఉపన్యాసం తరువాత మూడవ రోజు మొదటి సమావేశం తన ముగింపుకు చేరుకున్నది.

| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| **అహ్‌దీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

అహ్మదియ్య స్త్రీల త్యాగములు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ప్రసంగముల ఆధారముగా:-

(గత సంచిక తరువాత భాగం)

గేంబియా సిస్టర్ టబారా కొత్తగా బైఅత్ చేశారు. ప్రచారకులుగా వున్నారు. వారి గురించి ప్రస్తావిస్తు హుజూర్ ఇట్లనిరి. "ఇంకా గేంబియా అమీర్ గారిట్లు తెలిపిరి. నార్త్ బంక్‌లోని ఒక సిస్టర్ టబారా గారున్నారు. వారు బైఅత్ చేసి మూడు సంవత్సరములు అవుతుంది. వారి వయసు 57 సం॥లు. వారి స్వంత గ్రామములో స్త్రీ ప్రచారకులు వున్నారు. వారి స్థాయి భిన్నంగా వుంది. మూడు సం॥ల క్రితం బైఅత్ చేశారు. ప్రచారము, దేవుని వైపు పిలుచటలో మంచి స్థాయి పొందారు. అనేక మైళ్ళు, అనేక కిలోమీటర్లు నడుచుకొంటూ ప్రయాణము చేసి తమ బంధువులకు ఇస్లాం, అహ్మదియ్యత్ సందేశమును అందించుటకు వెళ్లుతారు. వారి ప్రయత్నముల వలన ఒక ప్రాంత చీఫ్ అయిన వారి ఒక సోదరుడు కూడ అహ్మదీ అయినారు. అల్లాహ్ కృపానుసారము గట్టి, వినమ్రులైన అహ్మదీయులు. తమ స్వంత ఖర్చులు పెట్టుకొని వార్షిక సభకు వెళ్ళాలని ఆమె స్త్రీలందరిని ప్రోత్సహిస్తుంటారు."

హుజూర్ ఇట్లనిరి.

"కొన్ని సందర్భములలో కొందరు అహ్మదీ స్త్రీలు పురుషుల కంటే అధిక ధైర్యము ప్రదర్శించారు. ఎటువంటి విశ్వాస స్వాభిమానము చూపారనగా మానవుని తెలివి ఆశ్చర్యపడుతుంది. బంగాల్ రాష్ట్రములోని మాల్డ సర్కిల్ ఇంచార్జి ఇట్లు వ్రాసిరి. 2005వ సం॥లో సర్కిల్ మాల్డహ్‌లోని బీర్‌గాఛీ జమాఅత్‌లో అహ్మదియ్యహ్ మస్జిద్ శంకుస్థాపన చేస్తున్నప్పుడు అహ్మదియ్యత్ వ్యతిరేకుల ద్వారా తీవ్ర వ్యతిరేకత ఏర్పాటైనది. కొందరు వ్యక్తులు జగడమాడుటకు ముందుకొచ్చిరి. అప్పుడు మాలోని ఒక స్త్రీ జకియా గారు తమ విశ్వాస ధైర్యమును ప్రదర్శించారు. తమ చేతిలో ఒక కత్తి పట్టుకొని అహ్మదియ్యత్ వ్యతిరేకుల ముందుకు వచ్చారు. అక్కడ చాలా మంది పురుషులుండిరి. కాని ఆమె వచ్చి ఎవరైనా వీరులు వుంటే ముందుకు వచ్చి మా మస్జిద్ నిర్మాణమును అడ్డుకోవాలని సవాలు విసిరెను. వారి ఈ ధైర్యము, ఉద్రేకమును చూసి విరోధులు భయపడిరి. తక్షణమే అక్కడి నుండి పారిపోయారు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇప్పుడు అక్కడి జమాఅత్‌లో మస్జిద్‌తో పాటు ఒక ముఅల్లిమ్ గృహము కూడ నిర్మించబడినది. ఇప్పుడక ఐదు పూటల నమాజ్‌లు అవుతున్నాయి. ఈ మహిళ విశ్వాస సాహసము పురుషులకే ఆదర్శంగా వుండెను."

ఆంధ్ర ప్రదేశ్‌లోని ఒక కుటుంబము క్రొత్తగా బైఅత్ చేసెను. వారి గురించి ప్రస్తావిస్తు హుజూర్ ఇట్లనిరి.

"ఒక కుటుంబము రెండు సంవత్సరముల క్రితం బైఅత్ చేసెను. ఈ నివేదిక వ్రాసినప్పటికి. కొంత కాలము తర్వాత వ్యతిరేకత ఎదురైనది. 16, 17 సం॥ల వయసు గల ఒక విద్యార్థిని ముహ్సినహ్ ఇంటర్మిడియేట్ మొదటి సంవత్సరములో చదువుతుంది. దీనికి తోడుగా ఒక ముస్లిం ప్రైవేటు పాఠశాలలో చదువు చెప్పుంది కూడ. వ్యతిరేకత వలన ఆమె ఉద్యోగము నుండి తొలగించబడిరి. ఎందుకనగా ఆమె కూడ తమ తల్లిదండ్రులతో కలిసి అహ్మదీ అయిరి. ఈ చిన్నారి పెద్ద సోదరుడు వ్యతిరేకతను తట్టుకోలేదు. ఇప్పుడు నువ్వు ఉద్యోగము నుంచి మాత్రమే తొలగించబడ్డావు, మనము ఇక్కడ కిరాయ గృహములో వుంటున్నాము. మనకు ఇక్కడ స్వంత గృహము కూడ లేదు. కిరాయ ఇల్లు సైతం వీరు ఖాళీ చేయిస్తారని సోదరిపై కూడ ఒత్తిడి వేసిరి. కావున నువ్వు కొంత కాలము వరకు అహ్మదియ్యత్‌ను మనసులోనే దాచుకో. నువ్వు అహ్మదీ అని ఎవ్వరికి చెప్పకు. నా శరీరమును ముక్కలు ముక్కలు చేసినా నేను అహ్మదియ్యత్‌ను విడిచి పెట్టలేను. తర్వాత తల్లిదండ్రులను బుజ్జగించి కొంత కాలము వరకు ఏదో ఒక విధంగా ఖాదియాన్‌కు తీసుకెళ్ళిరి. అనంతరం తిరిగి తమ ప్రాంతానికి తిరిగి వెళ్ళిపోయిరి. కడుబీదరికం లో జీవితము గడుపుతున్న ఈ నిరుపేద అమ్మాయి స్థిరత్వము ప్రదర్శించడంతో పాటు ఎంతో ధైర్యముతో వ్యతిరేకుల నుండి ఎదురతువున్న బాధలను కూడ భరించిరి. తమ కష్టములను తీర్చుకొనుటకు వీరు విదేశాలకు కూడ వెళ్ళలేరు. అయినను నిలకడతో వున్నారు, ఇబ్బందులను భరిస్తున్నారు. ఆయా కష్టములు ఎదురవుతున్నను విశ్వాసములో గట్టిగా వున్నారు."

(వార్షిక సభ బెల్జియం 2018 సందర్భమున స్త్రీలతో ఉపన్యాసము)

హుజూర్ ఇట్లనిరి.

"నేను ఇండియాకు చెందిన సంజీదహ్ గారి విశ్వాస భరిత సంఘటన వినిపించదలచితిని. వారి భర్త 2000వ సం॥లో బైఅత్ చేసిరి, తర్వాత వారు తమ భార్యకు కూడ ప్రచారం చేసిరి. వారు త్వరలోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమును స్వీకరించిరి. బైఅత్ తర్వాత ఆ మహిళ కుటుంబీకులు తీవ్రంగా వ్యతిరేకించిరి. పూర్తిగా బహిష్కరించిరి. వారు కొట్టుతు, తీవ్ర ఫలితములు ఎదురగునని హెచ్చరించేవారు. కాని వారు నిరుపమాణ ధైర్యమును ప్రదర్శిస్తు తమ విశ్వాసముపై నిలకడగా వుండిరి. వీరు ధనిక కుటుంబమునకు చెందినవారు. కాని బైఅత్ తర్వాత వారిని మొత్తం ఆస్తి, మొత్తం హక్కులను హరించుతామని బెదిరిస్తు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమును నిరాకరించాలని చెప్పిరి. బదులుగా సంజీదహ్ గారిట్లు తెలిపిరి. మీరు తమ వారసత్వ హక్కుల బదులు మా విశ్వాసములను మార్చుకోవాలని బెదిరిస్తున్నారు. కాని నేను మీకు తెలుపదలచినదేమనగా ఈ ప్రాపంచిక కొంత ఆస్తి బదులు వెలకట్టలేని తన బహుమతిని అల్లాహ్ తఆలా నాకు ముందుగానే అందించాడు. ఇప్పుడు నేను ప్రమాణము చేసి చెప్తున్నాను. ఆర్థిక నష్టము వలన లేదా కుటుంబ వారసత్వమును కోల్పోతాననే భయము నాకు ఏమాత్రం లేదు."

ఇంకా క్రొత్తగా బైఅత్ చేసిన ఒక స్త్రీ అల్ఫా గారు అల్లాహ్ తఆలాపై ఎంత నమ్మకము పెట్టుకున్నారో తెలుపుతు హుజూర్ ఇట్లనిరి.

"ఇలాగే మరో భారతీయ మహిళ అల్ఫా గారు జుకూరియా, జిల్లా సీతాపూర్ నివాసురాలు బైఅత్ చేసిరి. వారి గ్రామములో అందరు అహ్మదియేతరులే. దీని ఫలితంగా వారు భయంకరమైన హింసలకు గురగుతుండిరి. తుదకు వారి తల్లిదండ్రులు కూడ వారిని బెదిరించిరి, అవమానించిరి. ఇప్పుడు మీ కుమార్తెలతో ఎవరు వివాహము చేసుకుంటారు? అని అడుగుతు వీరు పెండ్లి కాకుండానే కూర్చుంటారు అని అవహేళన చేస్తుండిరి.

బదులుగా అల్ఫా గారు ఎంతో సహనముతో ఇట్లు సమాధానమిచ్చేవారు. అహ్మదియ్యత్‌ను అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు మాత్రమే స్వీకరించాను. కావున అల్లాహ్ తఆలా ఎట్టి పరిస్థితిలోనైనా నా అవసరాలను తీర్చును. నా కుమార్తెల వివాహములు అహ్మదీ ముస్లిములతోనే అగును. ఇన్‌షాఅల్లాహ్. వారికి అల్లాహ్ తఆలా కృపానుసారము నిజమైన సహనము, స్థిరత్వమునకు ప్రతిఫలము లభించెను. ఈ నివేదిక వ్రాస్తున్నప్పటికి వారి ఇద్దరు కుమార్తెల వివాహము ఇద్దరు ముఅల్లిమ్‌లతో జరిగినది. మూడవ కుమార్తె వివాహ సంబంధము ఒక మంచి పుణ్య కుటుంబమైన అహ్మదీతో కుదురబోతుంది."

"స్పెయిన్‌లో ఒక అహ్మదీ మహిళ వఫా గారు అహ్మదియ్యత్ స్వీకరించినందున చాలా కష్టములు, ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఉదా॥ వారి భర్త వారికి విడాకులిచ్చెను, అయినను వారి విశ్వాసము సడల లేదు. వారీ పరీక్షను ఎంతో సహనము, ఓర్పుతో భరించారు. అల్‌హందులిల్లాహ్. తర్వాత వారి వివాహము ఒక అరబ్ అహ్మదీతో అయినది. అల్లాహ్ తఆలా కృపానుసారము పుణ్యములు, జమాఅత్ కొరకు వరుసగా త్యాగములు సమర్పిస్తున్నారు."

ఇంకా హుజూర్ ఇట్లనిరి.

"ఇదే విధంగా పాలస్తీనాలో ఒక మహిళ వున్నారు. అహ్మదియ్యత్ స్వీకరించినందున చాలా దౌర్జన్యము, హింసను భరించవలసి వచ్చెను. తుదకు వారి మత విశ్వాసముల వలన వారిని న్యాయస్థానమునకు తీసుకెళ్ళిరి. వారి భర్త వారికి విడాకులిచ్చినను అహ్మదియ్యత్ గురించి వారి విశ్వాసములో ఎలాంటి తగ్గుదల ఏర్పడలేదు. వారు ఆదర్శవంతమైన సహనమును ప్రదర్శిస్తు ధర్మము కొరకు ప్రతి

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

త్యాగము సమర్పించుటకు చేసిన ప్రతిజ్ఞనను నెరవేర్చుతున్నారు."

ఇంకా అల్లాహ్ తఆలా జమాఅత్‌కు ప్రకోపముగల వినమ్రులైన స్త్రీలను అందించాడు. వారు తమ విశ్వాస రక్షణ కొరకు తమ ప్రాణముల కానుక అందించి గొప్ప అమరత్వ స్థాయిని పొందారు. ఉదా॥ 2011వ సం॥లో పాకిస్తాన్ నగరము లేహ్‌కు చెందిన ఒక అహ్మదీ మర్యమ్ ఖాతూన్ నామము గల మహిళ అహ్మదియేతరుల దాడిలో అమరులైరి. అహ్మదియ్యత్ శత్రువులు ఆ గృహములో ప్రవేశించి ముగ్గురు అమాయక అమ్మాయిలపై కాల్పులు జరిపిరి. వారు గాయాలను తట్టుకోలేక ఘటనా స్థలంలోనే అమరులైనారు. అమరులైనప్పుడు వారి వయసు 26 సం॥లు వుండెను"

ప్రపంచములోని వివిధ దేశములలో నివసిస్తున్న అహ్మదీ ముస్లిం మహిళలు తమ ధర్మము కొరకు అన్ని రకాల త్యాగములు సమర్పిస్తున్నారని నిరూపించుట ఈ కొన్ని సంఘటనలు మాత్రమే సరిపోవును.

"ఇంకా అనేక మంది స్త్రీలు స్వప్నముల ఫలితంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమును అంగీకరించి, అహ్మదియ్యత్‌లో ప్రవేశించిన వారున్నారు. ఈ స్త్రీలు తర్వాత ఆదర్శవంతమైన అహ్మదీ స్త్రీలుగా రుజువైరి. వీరు పుణ్యము, నిష్టాపరత, ధర్మము కొరకు అన్ని రకాల త్యాగములు సమర్పించు భావములో ప్రగతి సాధించిరి. ఉదా॥ ఒక ఆఫ్రీకా దేశములోని గనీ బసావు గ్రామములో ఒక స్త్రీ ఇట్లు తెలిపిరి. వారు స్వప్నములో ఇట్లు చూసిరి. స్థానిక ముఅల్లిమ్ ఆమెకు ఒక పుస్తకం ఇచ్చి, ఇందులో నీకు మోక్షమున్నదని అన్నారు.

ఆ పుస్తకమును తెరవగానే ఒక చిత్రము కనిపించెను.. వీరెవరు? అని వారు ముఅల్లిమ్ గారిని ప్రశ్నించిరి. ఇది మసీహ్ ఖలీఫా గారి చిత్రమని వారు సమాధానమిచ్చిరి. ఉదయం నిద్ర లేచిన తర్వాత వారు అదే ముఅల్లిమ్ గారి వద్దకు వెళ్ళి, వారికి స్వప్నము వినిపించిరి. ముఅల్లిమ్ గారిట్లనిరి. అల్లాహ్ తఆలా మీకు అహ్మదియ్యత్ సత్యపు స్పష్టమైన సంకేతము చూపెను. ఇది అల్లాహ్ తఆలా తరపున ఒక స్పష్టమైన సంకేతమని నాకు తెలుసునని ఆ స్త్రీ అనెను. కావున నేను బైఅత్ కొరకు జమాఅత్ కోరిన ప్రతి త్యాగము కొరకు సిద్ధముగా వున్నాను. అహ్మదియ్యత్ స్వీకరించిన తర్వాత నుండి ఆమె ధన త్యాగములో ప్రగతి చెందుతున్నారు. అల్లాహ్ తఆలా ఏ విధంగా తనకు అహ్మదియ్యత్ గురించి మార్గదర్శనము చేశాడో ఆమె ప్రజలకు తన ఉదాహరణ చెప్తుంటారు."

"ఇలాగే బంగ్లాదేశ్‌లో ఒక అహ్మది పాలాష్ గారున్నారు. వీరి సతీమణి పాఠశాలలో ఉపాధ్యా యురాలిగా వున్నారు. వారు తమ భార్య గురించి ఇట్లు తెలిపిరి. పాఠశాల యాజమాన్యమునకు వీరు అహ్మదీ అని తెలిసినప్పుడు చాలా కోపోద్రిక్తులైరి. కావున వారితో ఇట్లనిరి. వారు అహ్మదియ్యత్‌ను వీడవలెను లేదా కనీసం ప్రజల ముందు తాను క్రైస్తవ మతస్తురాలినని ప్రకటించవలెను, మనసులో అహ్మదీగానే వుండవచ్చును. బదులుగా ఆ మహిళ ఇట్లనిరి. నేను ఒక స్వప్నము ఫలితంగా అహ్మదియ్యత్ సత్యమును స్వీకరించాను. మేము ప్రతి రోజు ఐదు పూటలు నమాజ్ చదువుతాము. నేను క్రైస్తవురాలినని నేను ఎలా చెప్పగలను? నేను ఉద్యోగమును వీడగలను కాని ఎట్టి పరిస్థితిలో అహ్మదియ్యత్‌ను వీడలేను."

"ఈ లజ్నా సభ్యురాళ్ళు మాత్రమే ధర్మము కొరకు త్యాగములు సమర్పించడం లేదు, పిన్న వయస్కురాళ్లు అయిన నాసిరాత్ కూడ ఇతరులకు ఆదర్శములను నెలకొల్పుతున్నారు. ఉదా॥ బంగ్లాదేశములో ఒక గ్రామములో కొందరు అహ్మదీయులున్నారు. వారికి తీవ్ర వ్యతిరేకత ఎదురగుతుంది. వారిని సామాజికంగా బహిష్కరించారు. వారు సామాజిక ఒత్తిడిలో జీవితము గడుపుతున్నారు. నాలుగవ తరగతిలో చదువుతున్న ఈ గ్రామ 10 సంవత్సరముల బాలికను సైతం వారు హింసించారు. పాఠశాలలో ఆమె ఉపాధ్యాయులు ఇట్లనిరి. మీ తండ్రి క్రైస్తవుడయ్యాడు, అతను నరకములో పడును.

వారు ఆ చిన్న అమ్మాయి ముందట ఆమె తండ్రిని దూషించి, ఎడాపెడా అనిరి. ఇంకా ఆమెకిట్లు ఆశ చూపిరి. ఆమె తన తండ్రిని విడిచిపెట్టినచో ఒక అందమైన గృహము, ఉన్నత విద్య, ఆహారము అందించెదము. తన విశ్వాసముపై గట్టిగా వున్నటువంటి ఈ అమ్మాయి ఇట్లు బదులిచ్చెను. నా తండ్రి గారు నరకములో పడలేరు. ఎందుకనగా వారు క్రమం తప్పకుండా నమాజులు చదవుతారు, వారు క్రైస్తవులు కూడ కారు ఎందుకనగా క్రైస్తవులు నమాజ్ చదవరు.

ఆమె ఇంకా ఇట్లనెను. మీరు నాకు ఎంత ఆశ చూపినా నేను నా తండ్రిని వదిలి పెట్టను, జమాఅత్‌ను కూడ వదిలి పెట్టను. నా తండ్రి ఉదాహరణను చూసిన తర్వాత నా విశ్వాసము మరింత బలపడింది.

ఈ సంఘటనను అమ్మాయి తండ్రి స్వయంగా వినిపించారు. ఈ సంఘటనను వినిపిస్తూ వారు తమ మనోభావాలను ఆపుకోలేక పోయారు. తన కుమార్తె సత్య ఆదర్శమును గుర్తు చేసుకొని కన్నీరు పెట్టుకొనిరి."

హుజూర్ ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా ఎలా మొత్తం ప్రపంచములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమును బహిర్గతము చేస్తున్నాడో, ఎలా ప్రపంచ వ్యాప్తంగా అహ్మదీ స్త్రీలు, బాలికలలో వినమ్రపూర్వక త్యాగస్ఫూర్తి కల్పిస్తున్నాడో మీకు చెప్పుటకు ప్రస్తుత కాలములో సంభవించిన కొన్ని సంఘటనలను నేను మీ ముందు ప్రవేశపెట్టాను.

నేను చెప్పినట్లు అనేక అహ్మదీ స్త్రీలు భయానక హింసలు, కష్టములను భరించారు. కొందరు తమ విశ్వాసముల కొరకు తమ ప్రాణాలనే త్యాగము చేశారు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ స్వాభిమానము గల స్త్రీలు కఠిన పరిస్థితులతో భయపడలేదు. వెనుకడుగు వేయలేదు. ఆయా హింసలు, అన్యాయముల ఫలితంగా అహ్మదియ్యత్ పట్ల వారి విశ్వాసము మరింత బలపడింది. వారు గతము కంటే ఎక్కువ ఇస్లాం నిజమైన సేవకురాళ్ళుగా తమ జీవితమును గడుపుటకు సంకల్పించిరి. ఈ అసాధారణ త్యాగ స్ఫూర్తి జమాఅత్‌లో వున్నంత వరకు ఎవ్వరు అహ్మదియ్యా జమాఅత్ ముస్లిమకు నష్టము కల్గించలేరని గుర్తుంచుకోండి. ఇన్ షాఅల్లాహ్. మన శత్రువులు జమాఅత్‌ను నాశనము చేయుటకు ఎంత వరకు ఎన్ని ప్రణాళికలు, పథకములు రచించినను వారెన్నడు తమ సంకల్పములలో సఫలము కాలేరు. ఇన్ షాఅల్లాహ్....ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్ ఎల్లప్పుడు ఎట్టి పరిస్థితిలోనైనా పెరుగును, వ్యాపించునని అహ్మదీ పురుషులు, అహ్మదీ స్త్రీలు, అహ్మదీ బాల బలికలలో వున్నటువంటి విశ్వాసము నమ్మకము కలిగిస్తుంది."

హుజూర్ ఇట్లనిరి.

"కాని నేను ఇచట ఒక విషయము చెప్పదలచితిని. ప్రపంచమంతటా అహ్మదీ ముస్లిములు జమాఅత్ సేవ, అందుకు త్యాగము సమర్పించు అనుగ్రహము ఎలా పొందుతున్నారో అలాగే వారు వెనుకబడకుండా తమ ఆత్మ పరిశీలన చేసుకోవలెను. ఒక్క అహ్మది ముస్లిం ప్రమాణములో తగ్గుదల రాకూడదు. తమ విశ్వాసమును పెంచుటకు సదా కృషి చేయండి. అల్లాహ్ తఆలా ఆదేశించిన పవిత్ర మార్గములను అనుసరించండి....హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రతి పని, వాఖ్య అల్లాహ్ తఆలా ఆదేశములు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనల సంపూర్ణ అనుసరణ అని ఎల్లప్పుడు గుర్తుంచుకోండి. హుజూర్ ఇట్లనిరి. కావున నేను మనస్ఫూర్తిగా ఆశిస్తు దుఆ చేయునదేమనగా అహ్మదీ ముస్లిములందరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో ముడిపడి వుండాలని, ప్రతి విషయములో వారి బోధనలు, సూచనలను అనుసరించు అనుగ్రహము పొందుటకు అల్లాహ్ తఆలా కరుణించుగాక!" (ఉపన్యాసము: వార్షిక ఇజ్తిమా లజ్నా ఇమాఇల్లాహ్ యు.కె. 30 సెప్టెంబర్ 2018)

చివరలో దుఆ చేయునదేమనగా అల్లాహ్ తఆలా సదా మనందరిని ఖిలాఫత్‌తో జోడించి వుంచాలని మనము మన విశ్వాసములలో గట్టిగా నిలబడాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో అల్లాహ్ తఆలా చేసిన వాగ్దానములను పూర్తి అగుతుండగా మనము తిలకించెదము గాక! ఆమీన్.

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
Rajahmundry
Kadiyapu lanka, E.G.dist.
Andhra Pradesh 533126.
#email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 10 FEB 2022 Issue No. 6.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

ముసల్మానులకు ఇచ్చిన రెండవ మార్గదర్శకము సున్నత్. అనగా ఆఀ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణల విధానము. వాటిని వారు (స) పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలను విపులికరించి ఆచరించి చూపించారు. ఉదా॥ పవిత్ర ఖుర్ఆన్‌లో చూసినచో ఐదు పర్యాయముల నమాజ్‌ల యొక్క రకాతులు స్పష్టముగా కనిపించవు. అనగా ఉదయం వేళ ఎన్ని రకాతులు చదువవలెను, ఇతర వేళలలో ఎన్ని రకాతులు చదువవలెను అనే విషయం. కాని సున్నత్ ఈ విషయాలన్నింటిని విపులీకరించి తెల్పుచున్నది. అందుకని సున్నత్ మరియు అహదీసులు రెండు ఒకటే అని మోసపోకూడదు. ఎందుకనగా అహదీసులు వంద నూట యాభై సంవత్సరాల తరువాత కూర్పు చేయబడినవి. కాని సున్నత్ మాత్రం పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలతో పాటు వెలుగులోకి వచ్చింది. పవిత్ర ఖుర్ఆన్ తరువాత సున్నత్‌యే ముసల్మానులకు చాలా పెద్ద ఉపకారం చేసింది. అల్లాహ్ మరియు అతని ప్రవక్త నిర్వాహణ బాధ్యతలు కేవలం రెండు విధాలుగానే ఉండేవి. అవి ఏమిటనగా, ఒకటి అల్లాహ్ ఖుర్ఆన్‌ను అవతరింపజేసి ప్రాణకోటికి తన వాక్కుల ద్వారా తన ఆకాంక్షను తెలియ జేసాడు. ఇది దేవుని విధి ధర్మం. రెండవది దేవుని వాక్కులను ఆచరణ రూపంలో ఆచరించి చూపుతూ ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించడం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బాధ్యత. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ వాక్కులను ఆచరణ రూపంలో చూపించారు. తమ సాంప్రదాయమునకు అనుగుణముగా అనగా ఆచరణల ద్వారా సందిగ్ధమైన మరియు క్లిష్టమైన సమస్యలను పరిష్కరించారు. కాని హదీస్‌లలో కూడ ఇందుకు పరిష్కారం ఉన్నదని వాదించడం అర్ధరహితం. ఎందుకనగా హదీసులు వెలుగులోకి రాక ముందే ఇస్లాం భూమండలంపై స్థిరపడిపోయింది. హదీస్‌లు వెలుగులోకి రానంత కాలం ప్రజలు నమాజ్‌లే సల్పలేదా?, జకాత్ చెల్లించలేదా?, హజ్ చేయలేదా?. లేక హలాల్ (అనుమతి), హరామ్ (నిషేదం) ను గూర్చి అవగాహణ లేకుండా ఉన్నారా ఏమిటి?. మూడవ మార్గదర్శకము హదీస్. ఎందుకనగా చాలా వరకు ఇస్లాం చరిత్రను, విశిష్టతలను, ధార్మిక విషయాలను హదీస్‌లు వివరణాత్మకముగా వెల్లడించాయి. హదీస్‌ల యొక్క గొప్ప ప్రయోజనమేమిటనగా, అవి ఖుర్ఆన్ మరియు సున్నత్‌లకు సేవకుడి స్థాయిని కలిగి యున్నాయి. యూదులు తమ హదీస్‌లను గూర్చి చెప్పుకున్నట్లుగా ఖుర్ఆన్ ప్రాముఖ్యత గుర్తేరుగని వారు హదీస్‌లను ఖాజియే ఖుర్ఆన్ (ఖుర్ఆన్‌కు న్యాయాధిపతి) అని ప్రచారం చేస్తూంటారు. కాని మేము మాత్రం హదీస్‌లను ఖుర్ఆన్ మరియు సున్నత్‌లకు సేవకుడిగానే నిర్ధారిస్తాము. సేవకులు ఉన్నప్పుడే యజమాని గొప్పతనం బహిర్గతమవుతుంది. ఖుర్ఆన్ దేవుని వాక్కు, సున్నత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణలు. హదీస్ సున్నత్‌కు ఒక నిర్ధిష్ట సాక్ష్యం. అంతేగాని హదీస్‌ను ఖాజియే ఖుర్ఆన్ అనడం ముమ్మాటికి తప్పు. నవూజుబిల్లాహ్. ఒకవేళ ఖుర్ఆన్‌పై ఖాజిని నిర్ణయించినచో స్వయముగా ఖుర్ఆన్‌నే నిర్ణయించవచ్చును. నమ్మకంతో పొందుపర్చిన హదీస్‌లు ఎన్నడు ఖుర్ఆన్‌కు న్యాయధికారి కాలేవు. అవి కేవలం ఆధారమును చూపుటకే గలవు. ఖుర్ఆన్ మరియు సున్నత్ చేయవలసిన పనిని చేసి చూపినవి. హదీస్ కేవలం అందుకు సాక్ష్యము మాత్రమే. అలాంటి హదీస్ ఏ విధముగా ఖుర్ఆన్‌పై న్యాయాధికారిగా నిలుస్తుంది. ఈ పొందుపర్చబడిన న్యాయాధికారి వెలుగులోకి రాకముందే ఆ కాలంలో ఖుర్ఆన్ మరియు సున్నత్‌లు మార్గదర్శకం చేశాయి. కావున హదీస్‌ను ఖాజియే ఖుర్ఆన్ అనకుము. కాని ఖుర్ఆన్ మరియు సున్నత్‌లకు సాక్ష్యం హదీస్ అని పలుకుము. మొత్తానికి ఖుర్ఆన్ ఆకాంక్షను సున్నత్ వివరముగా తెలియజేస్తుంది. సున్నత్ అనగా ఆఀ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులను నడిపించినటు వంటి మార్గము. వంద, నూట యాభై సంవత్సరముల తరువాత పుస్తకాలలో పొందుపర్చిన విషయాలు సున్నత్ కాబడవు. వాటిని హదీస్‌లని అంటారు. సత్పురుష ముసల్మానుల ఆచరణ రూపంలో ఆది నుండి కొనసాగుతూ వచ్చిన కార్యరూప ఉదాహరణకు మారుపేరుయే సున్నత్. ఇందుకై వేలాది ముసల్మానులు అనుసరిస్తూ వచ్చారు. హదీస్‌లలోని అధిక భాగం నమ్మకముపైనే పొందుపర్చ బడినప్పటికి ఖుర్ఆన్ మరియు సున్నత్‌లకు వ్యతిరేకముగా లేనిచో ఆచరణకు యోగ్యమైనది, ఖుర్ఆన్ మరియు సున్నత్‌ను బలపర్చునది. ఇస్లామీయ అనేక సమస్యలకు తగిన పరిష్కార సంపద అందులో గలదు. కావున హదీస్‌ను గౌరవించక పోవడమనగా ఇస్లాం యొక్క ఒక అవయవమును కోసివేయడమనే అర్థం. హాఀ ఒకవేళ ఒక హదీస్ ఖుర్ఆన్ మరియు సున్నత్‌కు భిన్నముగా ఉన్నచో లేదా ఖుర్ఆన్ మరియు సున్నత్‌కు అనుకూలముగా ఉన్న హదీస్‌కు భిన్నముగా ఉన్నచో అనగా ఉదా॥ సహి బుఖారిలో గల హదీస్‌కు భిన్నముగా ఏదేని హదీస్ ఉన్నచో అట్టి హదీస్‌లు ఆమోదయోగ్యము కావు. ఎందుకనగా ఒకవేళ ఆ హదీస్‌ను ఆమోదించినచో ఖుర్ఆన్ మరియు ఖుర్ఆన్‌కు అనుకూలముగా ఉన్న హదీసులన్నింటిని రద్దు చేయవలసి వస్తుంది. కావున ఖుర్ఆన్ మరియు సున్నత్‌కు భిన్నముగా ఉన్నవేగాకా, ఖుర్ఆన్ మరియు సున్నత్ అనుకూలముగా ఉన్న హదీస్‌లకు కూడ భిన్నముగా ఉన్న హదీస్‌ను విశ్వసించుటకు ఏ సత్పుర్షుడు కూడ సహసించలేడని నేను అర్థం చేసుకోగలను. మొత్తానికి హదీస్‌లను గౌరవించుము. వాటి నుండి ప్రయోజనము పొందుము. అవి ఆఀ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంవైపు సూచించబడినవి. ఖుర్ఆన్ మరియు సున్నత్ వాటిని తిరస్కరించనంత వరకు మీరు కూడ వాటిని తిరస్కరించకుము. పైగా వాటిని కదిలించకుండా, వాటిని ప్రక్కకు పెట్టకుండా, వాటిని ఆచరించకుండా, వాటిని వదిలి వేయకుండ ఉండునట్లుగా అహదీసే నబ్వీయాను అనుసరించుము. అందుకు నిదర్శనముగా నీవద్ద తగిన హదీస్ కూడ ఉండవలెను. కాని ఖుర్ఆన్ తెలుపునట్టి విషయాలకు పూర్తి భిన్నముగా ఏదేని హదీస్ ఉన్నచో దాని ఆంతర్యమును అర్థం చేసుకొనుటకు శోధించుము. బహుశా నీవు అర్థం చేసుకోవడంలోనే పొరపాటుపడి ఉండవచ్చును. ఒకవేళ ఆ పొరపాటు ఏ విధముగాను దూరం కానిచో అది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉచ్చరించినది కాదని అట్టి హదీస్‌ను నీవు వదిలివేయుము. ఒకవేళ ఏదేని హదీస్ బలహీనముగా ఉన్నను, అది ఖుర్ఆన్‌కు అనుకూలముగా ఉన్నచో అట్టి హదీస్‌ను స్వీకరించుము. ఎందుకనగా ఖుర్ఆన్ దానిని బలపరుస్తుంది. ఒకవేళ ఏదేని హదీస్ భవిష్యవాణి రూపంలో ఉండి, హదీస్ వెల్లడించు వారి దృష్టిలో బలహీనముగా ఉన్నచో అట్టి హదీస్ మీకాలంలో లేదా మీకన్న ముందు కాలంలో పూర్తి గావించబడినచో అట్టి హదీస్‌ను సత్యమైనదని విశ్వసించుము. ఇలాంటి అహదీస్‌లను బలహీనమైనవిగా, అల్పమైనవిగా నిర్ధారించినటు వంటి హదీస్ సేకరులను, కథకులను అసత్యులుగా, ప్రతి వాతులుగా భావించుము.

భవిష్యవాణులతో కూడిన ఇలాంటి హదీసులు కొన్ని వందల సంఖ్యలో గలవు. వాటిలో అనేక హదీసులను హదీస్ సేకరులు ఆంశంపరంగా, ఉల్లేఖన పరంగా, బలహీనమైనవిగా పేర్కొన్నారు. కావున వాటిలో ఏదేని హదీస్ తరువాత కాలంలో పూర్తి గావించబడినచో ఆ హదీస్ బలహీనమైనది కావున మేము దానిని విశ్వసించమని లేదా దాని ఉల్లేకులు నమ్మకస్తులు కారని దానిని తిరస్కరించకుము. దేవుడు ఒక హదీస్ సత్యతను తానే స్వయముగా బహిర్గతం చేసినప్పుడు దానిని తిరస్కరించినచో అది అవిశ్వాసమనబడుతుంది. ఒకవేళ ఇలాంటి హదీస్‌లు వేల సంఖ్యలో ఉండి, వేల సంఖ్యలో వాటి సత్యత బహిర్గతమైనను హదీస్ సేకరుల దృష్టిలో అవి బలహీనమైనచో అట్టి వేలాది ఇస్లాం ఆధారములను రద్దు చేయుదురా? ఒక్కసారి ఆలోచించండి. అలా చేసినచో మీరు ఇస్లాంకు శత్రువులగుదురు. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. ఫలా యుజ్‌హిరు అలా ఘైబిహి అహద–ఇల్లా మనిర్తజ మిన్ రసూలిన్. ( అల్ జిన్ :27–28) కావున స్వచ్ఛమైన భవిష్యవాణి సత్యప్రవక్తలపై కాకుండా మరెవరి వైపు సూచించడం జరుగుతుంది. అలాంటి సమయంలో స్వచ్ఛమైన హదీస్‌ను బలహీన హదీస్‌గా పేర్కొనుటలో హదీస్ ఉల్లేఖులు పొరపాటు బడ్డారని తెలుపడంలో విశ్వాసం ఉన్నదా!, లేకా బలహీన హదీస్‌ను సత్యమని నిదర్శనము చూపి దేవుడు తప్పు చేశాడని భావించడం సమంజసమా?. ఒకవేళ ఏదేని ఒక హదీస్ బలహీనమైనదని పేర్కొన్నప్పటికి, అది ఖుర్ఆన్, సున్నత్‌కు మరియు ఖుర్ఆన్‌కు అనుకూలముగా ఉన్న హదీస్‌లకు వ్యతిరేకముగా లేకున్నచో అట్టి హదీస్ ప్రకారం నడుచుకొనుము.

(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ )

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz